

రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-కంది

లారీలో అక్రమంగా తరలిస్తున్న 300 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని ఇంద్రకరణ్ పీఎస్ సిబ్బందికి నమ్మదగిన సమాచారం రావడంతో.. చేర్యాల ఎక్స్ రోడ్డు వద్ద శనివారం వాహన తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో రాజస్థాన్‌కు చెందిన ఓ లారీలో 300 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని హైదరాబాద్ నుంచి జోగిపేట వైపు తరలిస్తుండగా పట్టుకున్నారు. లారీని ఇంద్రకరణ్ పోలీస్ స్టేషన్‌కి తరలించి.. కంది తహసీల్దార్‌కు సమాచారాన్ని అందజేశారు. లారీ డ్రైవర్ మోబిన్, క్లీనర్ సాజీద్‌లపై కేసు నమోదు చేశారు. వారి వద్ద నుంచి మొబైల్ ఫోన్, రూ.4 వేల నగదు సీజ్ చేసినట్టు పోలీసులు తెలిపారు.సంగారెడ్డి రూరల్ సీఐ సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో ఇంద్రకరణ్ ఎస్సై మహేశ్వర్ రెడ్డి వారి సిబ్బందిని డీఎస్పీ రమేష్ కుమార్ అభినందించారు.

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

నవతెలంగాణ

1

ఆదివారం 20 ఆగస్టు 2023

ఓటర్లు చైతన్యం కావాలి













- ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి
- కలెక్టర్ రాజర్షి షా
- మెదక్‌లో 5కేరన్ ప్రారంభం

నవతెలంగాణ - మెదక్

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యమైనదని, 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా పేరు నమోదు చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఓటర్ల చైతన్యం కోసం 'ఐ ఓట్ ఫర్ షూర్' నేను తప్పక ఓటు వేస్తాను అనే నినాదంతో మెదక్ చర్చిగేట్ వద్ద 5 కె రన్‌ను కోలాహలంగా ప్రారంభించారు. జిల్లా ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తున్న జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రముఖ సినిమా హీరో సంపూర్ణేష్ బాబు, ప్రముఖ టీవీ నటులు శ్రీధర్‌రావు, వాసుదేవరావు యువతను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న తెలంగాణ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సన్నాహాలలో భాగంగా భారత ఎన్నికల సంఘం క్షేత్ర స్థాయిలో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఓటర్ల చైతన్యం కోసం ఎన్నికల సంఘం స్వీప్ అనే పేరుతో ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందని, అందులో భాగంగా 5 కె రన్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఒకటి అక్టోబర్ 2023 నాటికి 18 సంవత్సరాలు దాటి స్థానికంగా నివాసముండే భారతీయ పౌరులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఎంత పని ఉన్నా తల్లిదండ్రులు తమ పిల్లలు 18 వయస్సు నిండితే తప్పనిసరిగా ఓటర్ నమోదు చేయించాలన్నారు. ఎన్నికల్లో ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఓటర్ తమ సమీప బిఎల్ఓ వద్ద ఓటర్ జాబితాను పరిశీలించి తమ ఓటు ఉందో లేదో చూసుకొవాలని, ఒకవేల ఓటర్ నమోదు లేకుంటే ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకొని బిఎల్ఓలకు అందజేయాలన్నారు. వర్షం పడుతున్నా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం ప్రజలలో ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, తూప్రాన్ ఆర్డీఓ జయచంద్రారెడ్డి, జిల్లా స్వీప్ నోడల్ అధికారి రాజిరెడ్డి, యూత్ వెల్ఫేర్ అధికారి నాగరాజు, వివిధ మండలాల తహశీల్దర్లు, యువకులు, ప్రజలు, స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

ఓటే వజ్రాయుధం

నవ తెలంగాణ -దుబ్బాక: 18 ఏళ్లు పైబడిన యువతీ యువకులు తప్పనిసరిగా నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సిద్దిపేట అదనపు కలెక్టర్, దుబ్బాక నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి గరిమా అగర్వాల్ అన్నారు. బలమైన ప్రజాస్వామ్య నిర్మాణానికి ఓటే వజ్రాయుధమని, దాన్ని దుర్వినియోగం చేసుకోవద్దని కోరారు. శనివారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని కోమటిరెడ్డి రజనీకాంత్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ సమక్షంలో ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ 'ఐ ఓట్ ఫర్ షూర్' అన్న నినాదంతో అందరిచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఓటర్లు ఏ ప్రలోభానికి లొంగకుండా నిర్భయంగా తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలన్నారు. ఏసీపి చంద్రశేఖర్, మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి,ఎమ్మార్వో జయంత్, వీరేష్,మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి,ఎంపీడీవో భాస్కర శర్మ,ఎంఈఓ ప్రభుదాస్,ఐసిడిఎస్ సిడిపిఓ చంద్రకళ,సిఐ మున్నూరు కృష్ణ, ఎస్సై గంగరాజు,పిఎసిఎస్ చైర్మన్ శేర్ల కైలాష్,ఏపీఎం దాకయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు,అంగన్వాడీ టీచర్లు,పలు ప్రభుత్వ శాఖల సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు

ఓటర్ అవగాహన 5కే రన్

నవతెలంగాణ-అక్కన్నపేట: అక్కన్నపేట మండల పోలీస్ స్టేషన్ నుంచి చౌటపల్లి మల్లికుంట వరకు ఆర్ఐ రాజు ఆధ్వర్యంలో శనివారం 5కేరన్ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆర్ఐ రాజు మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటర్ గా నమోదు చేసుకోవాలని అన్నారు. అంతేకాకుండా తప్పులు లేని ఓటరు జాబితా తయారు చేసుకోవాలని తెలిపారు. అంతేకాకుండా ఓటర్ల లిస్టులో ఏవైనా సవరణలు ఉంటే వెంటనే సెట్ చేసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ రాబోవు ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తాండ్ర వివేక్, అక్కన్నపేట మండల సర్పంచ్ సంజీవరెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పెసరి సాంబరాజు, మాజీ జెడ్పిటిసి బీలు నాయక్, చౌటపల్లి సర్పంచ్ గద్దల రమేష్, యూత్ పెసరు శ్రీకాంత్, లింగాల బాబు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

నవ తెలంగాణ నర్సాపూర్: 18 సంవత్సరాల వయసు నిండిన యువతి, యువకులు ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని జిల్లా అదరపు కలెక్టర్ రమేష్ పేర్కొన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శనివారం నర్సాపూర్ పట్టణంలోని ఫారెస్ట్ కార్యాలయం నుంచి స్థానిక అల్లూరి సీతారామరాజు కళాశాల వరకు 5కే రన్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ పాల్గొని 5 కె రన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు అనేది మన జన్మ హక్కుగా భావించి ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని విద్యార్థులు , యువతీ యువకులు ,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, తాసిల్దార్ కమలాద్రి ,మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, వివిధ మండలాల తాసిల్దార్ లు, రెవెన్యూ సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ సంక్షేమానికి ప్రభుత్వం కృషి



రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ - మెదక్

మైనారిటీ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖా మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శనివారం మెదక్ సమీకృత కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో కారుణ్య నియామక ఉతర్వులు 12, జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ఉత్తర్వులు 51, మైనారిటీ కుటుంబాలకు ఆర్థిక సహాయమ క్రింద 20 చెక్కులను ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్ రెడ్డి మదన్ రెడ్డి లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మైనార్టీ బందు కింద 10 వేల మంది లబ్దిదారులకు 100 కోట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మైనారిటీలకు 204 రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేసి 32,640 విద్యార్థులకు విద్యను అందిస్తు, ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టామని తెలిపారు ఏ దేశంలోనే పంచాయత్ రాజ్ వ్యవస్థను పటిష్టం చేసి గ్రామపంచాయతీలను అభివృద్ధిపర్చి ప్రథమస్థానం లో నిలిచామన్నారు. ట్రాక్టర్లు, ట్యాంకర్లు, పల్లెప్రకృతి వనములు, వైకుంఠధామాలు ఏ దేశంలో ఇలాంటి అభివృద్ధి పథకాలు లేవన్నారు. గతంలో10 పంచాయితీలకు ఒక సెక్రెటరీ ఉంటే, తెలంగాణాలో ప్రతి పంచాయితీకి ఒక సెక్రెటరీని నియమించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదని తెలిపారు. స్థానిక వ్యవస్థలను (లోకల్ బాడీ) ఏర్పాటుచేసి 33 జిల్లాలకు 33 ఐఏఎస్ లను నియమించి ఘనత తెలంగాణ ప్రభుత్వానిదన్నారు. ఒకేసారి 10 వేల మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను నియమించడం జరిగిందన్నారు. ముందుచూపు ఉన్నా నాయకుడు ముఖ్యమంత్రి కెసిఆర్ వల్లనే అభివృద్ధి అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పి రోహిణి ప్రియదర్శిని, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, గ్రంధాలయ చైర్మన్ చంద్రా గౌడ్, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, అదనపు కల్లెక్టర్లు రమేష్, జి. వెంకటేశ్వర్లు, జిల్లా మైనారిటీ అధికారి జెంలా నాయక్, డీపీఓ సాయి బాబా పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలో మెదక్ అభివృద్ధి

బీఆర్ఎస్ పాలనలో మెదక్ అభివృద్ధిలో దూసుకెళ్తుందని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. శనివారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఉమ్మడి మెదక్ జిల్లాగా ఉన్నప్పుడు మెదక్ పేరులోనే ఉండేదని, సంగారెడ్డిలోనే జిల్లా కార్యాలయాలన్నీ ఉండేవని గుర్తుచేశారు. మెదక్ జిల్లా ప్రజల ప్రత్యేక జిల్లా కలను సీఎం కేసీఆర్ తో నెరవేర్చినట్లు తెలిపారు.

సీఎం మెదక్ పర్యటనను పండుగలా నిర్వహించాలి

ఈనెల 23న సీఎం మెదక్ పర్యటనలో జిల్లా వాసులు అందరూ పాల్గొని పండుగ వాతావరణంలో కేసీఆర్‌కు స్వాగతం పలికి విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ముందుగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, జిల్లా ఎస్పీ, సమీకృత కలెక్టరేట్ భవనాలను సీఎం ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆ తరువాత మెదక్ సీఎస్ఐ చర్చి ప్రాంగణంలో భారీ బహిరంగ సభలో సీఎం ప్రసంగించనున్నట్లు తెలిపారు.

తోషిబా కార్మికుడి కుటుంబానికి తోటి కార్మికుల ఆపన్న హస్తం

- కూతురి వైద్యం కోసం కార్మికుల ఆర్థిక చేయూత
- యూనియన్ అధ్యక్షులు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్‌కు రూ.7,02,374 చెక్కు అందజేత



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఆపదలో ఉన్న కార్మికుడి కుటుంబానికి తోటి కార్మికులు మేమున్నామంటూ తోడుగా నిలబడి అపన్న హస్తం అందించారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని రుద్రారం శివారులో గల తోషిబా పరిశ్రమ యూనిట్-11లో విధులు నిర్వహిస్తున్న కార్మికుడు కాప చిరంజీవి కూతురు జోసెలిన్ జాయ్ గత కొంతకాలంగా తలసేమియా వ్యాధితో బాధ పడుతున్నది. దీంతో నల్లగండ్లలోని అమెరికన్ ఒంకాలజి ఇన్స్టిట్యూట్‌లో చూయిస్తున్నారు. కాగా వైద్యులు చికిత్స ఖర్చులు చాలా వరకు అవుతాయని చెప్పడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ కార్మికుడి కుటుంబానికి తోషిబా యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో కార్మికులంతా మేమున్నామంటూ ముందుకు వచ్చి రూ.7,02,374 పోగు చేశారు. ఇందుకు సంబంధించిన చెక్కును పరిశ్రమలో యూనియన్ అధ్యక్షులు, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె మల్లికార్జున్, జనరల్ సెక్రటరీ అర్.అనంతరావు, యూనియన్ నాయకుల సమక్షంలో శనివారం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కార్మికుడు చిరంజీవి మాట్లాడుతూ.. తన అమ్మాయి ఆపరేషన్ కోసం తనతోటి కార్మిక మిత్రులు ముందుకు వచ్చి ఇంత పెద్ద మొత్తం సాయం అందించినందుకు.. కార్మిక సంఘం నాయకులు, కార్మికులకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ వైస్ ప్రెసిడెంట్ పి.శ్రీనివాసరెడ్డి, తిరుపతి, కే.శ్రీనివాసరెడ్డి,పి. శ్రీధర్,కే సత్యనారాయణ,కే శ్రీనివాస్, ఎల్ కష్ణయ్య,శ్రీనివాసరెడ్డి,తోషిబా యూనిట్ల కు చెందిన యూనియన్ నాయకులు తదితరు పాల్గొన్నారు.

కిడ్నాప్ గురైన ఆరు నెలల పాప

- 24 గంటల్లో చేధించిన సంగారెడ్డి పట్టణ పోలీసులు
- తల్లిదండ్రులకు చిన్నారి అప్పగింత



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణం గంజి మైదానం నుంచి కిడ్నాప్‌కు గురైన ఆరు నెలల పాపను సంగారెడ్డి పట్టణ పోలీసులు 24 గంటల్లో తిరిగి చిన్నారి తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. ఇందుకు సంబంధించిన వివరాలను సంగారెడ్డి డీఎస్పీ రమేష్ కుమార్ శనివారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా తూప్రాన్‌కు చెందిన వల్లేపు రాజు, యేసుమని దంపతులు తమ ఇద్దరు పిల్లలతో కలిసి సంగారెడ్డి జిల్లా ప్రభుత్వాసుపత్రికి ఈనెల 17న చెకప్ కోసం వచ్చారు. అదే రోజు రాత్రి పాత బస్టాండ్ సమీపంలోని గంజి మైదాన్‌కు వెళ్లి.. అక్కడే ఖాళీ స్థలంలో పిల్లలతో కలిసి పడుకున్నారు. మరుసటి రోజు ఉదయం వారి చిన్నకూతురు ఆరు నెలల రూప కనిపించ లేదు. చుట్టుపక్కల వెతికిన ఆచూకీ దొరకలేదు. దీంతో వెంటనే స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయగా.. పట్టణ సీఐ శ్రీధర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. క్రైమ్ టీం పెట్రోల్ మొబైల్ సిబ్బందితో ఏర్పడి సీసీఫుటేజ్ ఆధారంగా వెతికి నిందితులను శనివారం గుర్తించాన్నారు. కాగా నిందితుడు అనిల్‌కు పెండ్లి అయి ఏడేండ్లు అవుతున్నా.. పిల్లలు లేరనే బాధతో పక్కనే నిద్రిస్తున్న ఆరు నెలల రూపని తన స్నేహితుడి సహాయంతో ఎత్తుకెళ్లాడు. అపహరణకు గురైన రూపను పోలీసులు వారి తల్లిదండ్రులకు క్షేమంగా అప్పగించారు. మరో నిందితుడైన శ్రీశైలం ప్రస్తుతం పరారీలో ఉన్నట్టు డీఎస్పీ తెలిపారు. ఈ మేరకు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. ఈ కిడ్నాప్ కేసును చాకచక్యంగా చేధించిన పట్టణ సీఐ శ్రీధర్ రెడ్డి, రూరల్ సీఐ సుధీర్ కుమార్, ఇన్స్పెక్టర్ మహేష్‌లను ప్రత్యేకంగా అభినందించారు. కిడ్నాప్ కేసును 24 గంటల్లోనే చేధించడానికి కీలక పాత్ర పోషించిన ఐ.డి పార్టీ సిబ్బందిని అభినందించారు. శాకీర్ పి.సి, మల్లారెడ్డి, శేఖర్, కానిస్టేబుల్‌లకు నగదు పురస్కారాన్ని డీఎస్పీ అందజేశారు.

'ఆశా'లకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలి



సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు

నవతెలంగాణ-సంగారెడ్డి

ఆశా వర్కర్లకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని, టి.బి స్పుటర్ డబ్బాలను ఆశాలతో చేయించే పనిని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల జిల్లా విస్తత స్థాయి సమావేశాన్ని సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. ఆశా వర్కర్లు గత 18 ఏండ్ల నుంచి ప్రభుత్వానికి సేవ చేస్తున్నా.. నేటికీ కనీస వేతనం ఇవ్వడం లేదన్నారు. అనేక రకాల వ్యాధులకు సంబంధించిన సర్వేలు, సమాచారం సేకరించడం కష్టపడి చేస్తున్నా.. వేతనాలు పెంచడం లేదన్నారు. డీఏల సర్వేల సందర్భంగా బిల్లులు చెల్లించకుంటే వారు పని ఎలా చేస్తారని ప్రశ్నించారు. టీబి లెప్రసీ, కంటి వెలుగు బకాయి బిల్లులు చెల్లించకుంటే లెప్రసీ సర్వేను ఆశా వర్కర్లు చేయరన్నారు. వెంటనే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. కరోనా మహమ్మారి కాలంలో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషించారని.. అయినా వారికి వేతనాలు పెంచలేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలన్నారు. 32 రకాల రిజిస్టర్ లను వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వమే సప్లై చేయాలని, క్వాలిటీతో కూడిన యూనిఫామ్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు వరలక్ష్మి, వీరమని, ప్రశాంతి, గంగా, లక్ష్మి, సంగీత, నందమ్మ గీతాంజలి, వనజ, లక్ష్మీనరసింహ, శశికళ, హైమా వతి, గీత, శిరీష, ఆశ వర్కర్లు సిఐటియు నాయకులు నాగేశ్వరరావు, విద్యాసాగర్ పాల్గొన్నారు.

బేస్బాల్ అంతర్జాతీయ పోటీలకు గురుకుల పాఠశాల విద్యార్థుల ఎంపిక



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని అల్లూరి సీతారామ రాజు గిరిజన గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు. కే అరవింద్, జై కిషన్‌లు అంతర్జాతీయ బేస్బాల్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ బిక్షమయ్య తెలిపారు. శనివారం బేస్బాల్ అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన విద్యార్థులను కళాశాలలో అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బిక్షమయ్య మాట్లాడుతూ తమ కళాశాల తరపున బేస్బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు భారత జట్టు తరపున ఈ నెల 21 నుంచి సెప్టెంబర్ ఒకటి వరకు జార్గా బేయ్ భారత జట్టు శిబిరంలో పాల్గొనాలని. బేస్బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సెక్రెటరీ తెలిపారన్నారు. అంతర్జాతీయ బేస్బాల్‌కు ఎంపికైన విద్యార్థులు సెప్టెంబర్ 5 నుంచి అక్టోబర్ 5 వరకు మెక్సీకోలో జరిగే వింటర్ బేస్బాల్ అండర్ 18 మెన్ టీంలో పాల్గొంటారని తెలిపారు. కళాశాలకు చెందిన విద్యార్థులు అంతర్జాతీయ బేస్బాల్ పోటీలకు ఎంపికైనందుకు తమకెంతో ఆనందంగా ఉందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ చార్లెస్, కళ్యాణి, శానవాజ్, కోచ్ పీడీ సుజాత పాల్గొన్నారు.

ట్రాన్స్ఫార్మర్ కాపర్‌వైర్ దొంగతనం



నవతెలంగాణ- మర్కుక్

గుర్తు తెలియని వ్యక్తులు గ్రామాలలో సంచరిస్తూ పొలాల వద్ద ఉండే ట్రాన్స్ఫార్మర్‌లోని కాపర్ వైర్‌ను దొంగలిస్తున్నారని, రైతులు జాగ్రత్తగా ఉండాలని మర్కుక్ ఎస్ఐ డి శంకర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా ములుగు, వర్గల్ మండలాల పరిధిలోని గ్రామాలలో గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తూ పొలాల వద్ద ఉండే కరెంటు ట్రాన్స్ఫార్మర్లలోని కాపర్ కాయిల్స్‌ను దొంగలిస్తున్నారని, రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో అందరికీ తెలిసే విధంగా చాటింపు చేసి అవగాహన కల్పించాలన్నారు. అనుమానాస్పదంగా ఎవరైనా సంచరిస్తే 100కు కాల్ చేయాలని తెలిపారు.

క్రీడలను విజయవంతం చేద్దాం



నవ తెలంగాణ - సిద్దిపేట

మొదటి దశ అండర్ 19 క్రీడలను అందరి సహకారంతో విజయవంతం చేద్దామని జిల్లా ఇంటర్ విద్యాధికారి సూర్యప్రకాష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో జిల్లాలోని జూనియర్ కళాశాల పీడీలు, క్రీడా ఇన్చార్జిలతో శనివారం క్రీడల నిర్వహణపై సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి దూరమవుతుందని, అందుకే ప్రభుత్వం యోగా, ధ్యానంతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా మొట్టమొదటిసారిగా ఇంటర్ విద్యలో అండర్ 19 క్రీడలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మొదటి ప్రయత్నంలో ఎలాంటి సమస్యలు లేకుండా పారదర్శకంగా క్రీడలను నిర్వహించి, జిల్లాను రాష్ట్రానికి ఆదర్శంగా నిలుపు దామన్నారు. ఈ విషయంలో కళాశాలల వ్యాయామ ఉపాధ్యాయులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటామని చెప్పారు. పీడీలు, క్రీడా ఇంచార్జిలు, ప్రిన్సిపల్స్ అందరి సహకారం, సమన్వయంతో ముందుకు సాగి క్రీడలను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. అండర్19 క్రీడల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సమ్మయ్య మాట్లాడుతూ కబడ్డీ 30, ఖోఖో 15, వాలీబాల్ 20 జట్లు నమోదు య్యాయన్నారు. ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించిన కలెక్టర్, మంత్రి హరీశ్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బాలుర కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ రెడ్డి, ప్రభుత్వ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, జే ఏసి చైర్మన్ కనక చంద్రం మాట్లాడుతూ జిల్లాలో మొట్టమొదటిసారిగా ఇంటర్ విద్యలో అండర్ 19 క్రీడలను నిర్వహించి, రాష్ట్రానికి ఆదర్శం కావాలన్న ఆకాంక్ష ఉన్న ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాల పీడీలు, క్రీడా ఇన్చార్జిలు పాల్గొన్నారు.

బాధితులకు భరోసా సెంటర్

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్:

ఫోక్సో, లైంగిక వేధింపుల గురైన బాధిత మహిళలకు, బాలికలకు అండగా ఉంటూ భరోసా సెంటర్ సేవలు అందిస్తోందని సీపీ. ఎన్.శ్వేత అన్నారు. శనివారం సిద్దిపేట భరోసా సెంటర్ సిబ్బందితో మహిళల, బాలల రక్షణ కోసం తీసుకుంటున్న చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

భరోసా సెంటర్ ద్వారా చేసిన సహాయ సహకారాలు, ఇన్వెస్టిగేషన్ చేసిన కేసుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భరోసా సెంటర్ సేవల కోసం బాధితులు భరోసా సెంటర్ నెంబర్ 08457-293098కు, డయల్ 100 కు ఫోన్ చేసి సహాయ సహకారాలు పొందొచ్చుని సూచించారు. ఎవరైనా మహిళలు గృహహింసకు, కట్నం తదితర అంశాలలో వేధింపులకు గురి అయితే వెంటనే స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి యస్. మల్లారెడ్డి, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఏబి దుర్గ, భరోసా సెంటర్ సిబ్బంది వినోద, సౌమ్య, హరిత, రేణుక, భవాని, స్వాతి, నవనీత, స్నేహిత మహిళా సపోర్ట్ ప్రోగ్రాం కౌన్సిలర్స్ వసంత, సుష్మ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



ఫోటో జర్నలిస్టులకు సన్మానం





నవ తెలంగాణ - సిద్దిపేట

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా సిద్దిపేటలో వివిధ పత్రికల్లో పని చేస్తున్న ఫొటో జర్నలిస్టులను టిపిసిసి సభ్యుడు దరిపల్లి చంద్రం, పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పగలు, రాత్రి అనే తేడా లేకుండా తమ వృత్తినే దైవంగా భావిస్తూ ఫొటోగ్రాఫర్లు జీవనం సాగిస్తున్నారని అన్నారు. వారు తీసిన ఫొటోలతో ఎన్నో మధుర జ్ఞాపకాలు దాగి ఉంటాయని, ఒక్కోసారి ఆ ఫొటోలను చూస్తే గతంలోకి వెళ్ళిపోతామని అన్నారు. మనం చనిపోయిన మన ఫొటోలు బతికే ఉంటాయని, వాటిలో రాబోయే తరాల వారు చూసుకుంటారని అన్నారు. ఫోటో జర్నలిస్టులకు ప్రభుత్వం ఖాళీ స్థలాలు ఇచ్చి, ఇల్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జర్నలిస్టులకు, ఫోటో జర్నలిస్టులకు ఇల్లు నిర్మించి ఇస్తామని అన్నారు. నాయకులు బిక్షపతి, మధు, గీయసుద్దిన్, అశోక్, రాగుల కనకయ్య, అనీల్, రఘుపతి మహారాజ్, నవీన్, ముత్యాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి : మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం చౌరస్తాలో ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాలర్పించారు. మండలాధ్యక్షుడు బండిపెల్లి నరేష్ గౌడ్,రమేష్ ,చారి , నరేశ్,రాకేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా శనివారం చేర్యాల పట్టణ కేంద్రంలో ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫొటో, వీడియో గ్రాఫర్ల అధ్యక్ష, కార్యదర్శులు గుడాల రాజు, ఇప్పకాయల పవన్ మాట్లాడుతూ ప్రపంచానికి కెమెరాను పరిచయం చేసిన మొట్టమొదటి వ్యక్తి డాగురె నని గుర్తు చేశారు.ఈనాడు ఫొటో వ్యాపారం ద్వారానే వేల కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కూరపాటి మధుసూదన్, కడుదూరి మహేందర్ రెడ్డి,సలహా సభ్యుడు రాజగిరి గోవర్ధన్, కోశాధికారి కోయినేని శ్రీనివాస్, సభ్యులు కె. శ్రీనివాస్, ఎం రాజు,జి. రవి, నరసింహారావు, మురళి, మహేష్, తాడెం యాదగిరి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

రాయపోల్ మండలాన్ని గజ్వేల్ డివిజన్‌లోనే కొనసాగించాలి



నవ తెలంగాణ రాయపోల్

రాయపోల్ మండలాన్ని యథావిధిగా గజ్వేల్ రెవెన్యూ డివిజన్ పరిధిలోనే కొనసాగించాలని ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి అన్నారు. శనివారం ప్రజా ప్రతినిధులు రాయపోల్ మండలాన్ని గజ్వేల్ డివిజన్‌లోనే కొనసాగించాలని ఏకగ్రీవ తీర్మానం చేసి ఎంపీడీవో మున్నయ్యకు అందజేశారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో కొత్తగా దుబ్బాకను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటుకు ప్రభుత్వం చెస్తున్న ప్రయత్నాలను స్వాగతిస్తున్నామన్నారు. కానీ రాయపోల్ మండలం గజ్వేల్ కు 4 కిలోమీటర్ల దూరంలో ఉండడమే కాకుండా రాయపోల్ మండల ప్రజలకు అన్ని సౌకర్యాలు కలిగిన పట్టణం గజ్వేల్ ఉంటుంది. సమీపంలోనే రెవెన్యూ డివిజన్ కార్యాలయం, ఆస్పత్రులు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు, మెరుగైన రవాణా వ్యవస్థ అన్ని వసతులు గజ్వేల్ లో ఉండడంతోనే రాయపోల్ మండల ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. కాబట్టి రాయపోల్ మండలాన్ని దుబ్బాక డివిజన్ లో ఎట్టి పరిస్థితులలో కలిపి ప్రజలను ఇబ్బందుల పాలు చెయద్దని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మౌనిక రాజిరెడ్డి, శోభారాణి, బుచమ్మ, చంద్రశేఖర్, స్వామి, ప్రవీణ్, ఎంపీటీసీ లక్ష్మి, కోఆప్షన్ సభ్యులు పర్వేజ్, రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి, నాయకులు కల్లూరి శ్రీనివాస్, గణేష్, రజినీకాంత్, మల్లేశం, కుమార్, యాదగిరి, అశోక్ పాల్గొన్నారు.

సబ్ఎడిటర్ కావలెను

నవతెలంగాణ దినపత్రిక మెదక్ రీజియన్‌లో సబ్ఎడిటర్ మరియు జహీరాబాద్, నర్సాపూర్ డివిజన్‌లలో మార్కెటింగ్ (ఎడివిటి) ఇంచార్జ్ కావలెను. ఆసక్తి కలవారు ఈ నెంబర్‌లను సంప్రదించగలరు.

సెల్: 9490098710, 6300545218

అడ్రస్: వీరభద్రనగర్, కొత్తబస్టాండ్ ఎదురుగా సుందరయ్య భవనం ప్రక్కన, సంగారెడ్డి.

ఖదీర్ తల్లి అంతక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ పట్టణంలోని భారత్‌నగర్ బీఆర్ఎస్ నాయకుడు ఖదీర్ తల్లి శనివారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు ఖదీర్ ఇంటికెళ్లి.. అతని తల్లి పార్థీవ దేహానికి నివాళలర్పించారు. ఖదీర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అయనతోపాటు బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు సయ్యద్ మొహిఉద్దిన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండి మోహన్, రాకేష్, జలీల్, పండు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్ఎంలను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఏఎన్ఎం పరీక్ష విధానాన్ని రద్దుచేసి.. రెండో గ్రేడ్ ఏఎన్ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక డీఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయం ఎదుట గత ఐదు రోజులుగా సమ్మె చేస్తుండగా.. శనివారం చెవుల్లో పువ్వు పెట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. గత 5 రోజుల నుంచి ఏఎన్ఎంలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకో కపోవడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గత 20 ఏండ్లుగా పనులు చేస్తున్న ఏఎన్ఎంలు ఇప్పుడు పరీక్షలు రాసి సెలెక్ట్ కావాలని ప్రభుత్వం విధించిన షరతులను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. యథావిథిగా కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులరైజేషన్ చేయాలన్నారు. యూని యన్ నాయకురాలు సంగీత, మాధవి, సంపూర్ణ, శ్యామల, కళ్యాణి, జయ, రాధా, సరళ, మానెమ్మ, జానకి, స్వరూపం, తదితరులు పాల్గొన్నారు.



అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా సత్వర చర్యలు

నవతెలంగాణ-సంగారెడ్డి

అర్హులకు ప్రభుత్వ పథకాలు అందించేలా సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. శనివారం కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్లతో కలిసి తెలంగాణకు హరితహారం, స్పౌజ్‌కు ఆసరా పింఛన్ మంజూరి, గృహలక్ష్మి, ఇంటి పట్టాల పంపిణీ, జీఓ 58, 59 తదితర అంశాల పై సంబంధిత అధికారులు, తహసీల్దార్లు ఎంపీడీవోలు, ఎంపీఓ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటేందుకు ఈనెల 22లోగా గుంతల తవ్వకం పూర్తి కావాలని, మొక్కలు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలలో గుర్తించిన స్థలాల్లో గుంతలు తీయించి సిద్ధంగా ఉండాలని, ఎవెన్యూ ప్లాంటేషన్ గ్యాప్స్ ఫిల్లింగ్ చేయాలని, లేఅవుట్ స్థలాల్లో మొక్కలు నాటాలని సూచించారు. జిల్లాలో సంపద వనాల లక్ష్యాలు, తెలంగాణకు హరితహారం లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆసరా పింఛన్దారు మరణించిన కుటుంబంలో స్పౌస్ పెన్షన్ మంజూరుకి ప్రతిపాదనలను వెంటనే అందించాలని, సంబంధిత దరఖాస్తులను రెండు రోజులలోగా ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి తమ పరిధిలో ఎలాంటి పెండింగ్ దరఖాస్తులు లేవని సర్టిఫై చేయాలన్నారు.గృహలక్ష్మి పథకం క్రింద వచ్చిన దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన ఈనెల 23లోగా పూర్తి చేయాలన్నారు. వెరిఫికేషన్ టీమ్ లతో ప్రతిరోజు సమీక్షించాలన్నారు. అర్హుల జాబితా మాత్రమే సంబంధిత యాప్లో అప్లోడ్ చే యాలని కలెక్టర్ తెలిపారు. ఇంటి పట్టాల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని, 29 గ్రామాలలో భూమిని గుర్తించామని, లబ్ధిదారులను గుర్తించి లేఅ వుట్ చేసి పంపిణీ చేయాలని సంబంధిత తహసిల్దార్లకు ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వు 59 కింద పెండింగ్ రుసుం వసూలు ప్రణాళికాబద్ధంగా చేయాలని, రెండో దశ జీఓ 58 కింద దరఖాస్తుల క్షేత్ర స్థాయి పరిశీలన పూర్తి చేసి పంపిణీ చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, డిఎల్‌పిఓలు, ఏఎండీలు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు ప్రణాళికబద్ధంగా నిధుల కేటాయింపు

- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- జిన్నారం మండలంలో రూ.1.40 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

నవతెలంగాణ-జిన్నారం

ప్రజల అవసరాలు, ఆకాంక్షల మేలవింపుగానే అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతూ.. ప్రణాళికబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మండల పరిధిలోని శివనగర్, నల్తూరు, ఖాజిపల్లి గ్రామాలతో పాటు మండల పరిధిలో ఒక కోటి 40 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. కాజిపల్లి గ్రామంలో లక్షల రూపా యలతో నిర్మించిన ప్రైమరీ హెల్త్ సబ్ సెంటర్, పశువైద్యశాల నూతన భవనాలను ప్రారంభించారు. మండల కేంద్రమైన జిన్నారం గ్రామంలో బీసీ బంధు లబ్ధిదారుడు అనిల్ కుమార్ ఏర్పాటుచేసిన నూతన వ్యాపార సముదాయాన్ని ప్రారంభిం చారు. జిన్నారం మండలం ఊట్ల గ్రామపంచాయతీ పరిధిలోని దాదిగూడెంలో రూ.15 లక్షలతో నిర్మించిన సీసీరోడ్డు, ప్రారంభించి ఊట్ల గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పటాన్చెరు నియోజకవర్గం వ్యాప్తంగా 15 సబ్ సెంటర్ల ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ప్రతీసబ్ సెంటర్ నిర్మాణానికి రూ.20 లక్షల నిధులు కేటాయిం చడంతోపాటు శరవేగంగా నిర్మాణ పనులు చేపట్టబోతున్నట్టు చెప్పారు. అత్యధిక వైద్యశస్త్ర చికిత్సలు ప్రభుత్వాసుపత్రుల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పటాన్చెరులో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవన నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. పారిశ్రామిక ప్రాంతమైన కాజిపల్లిలో ప్రైమరీ హెల్త్ సబ్ సెంటర్, పశువైద్యశాల భవన నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందించిన ఎస్ఎంఎస్ లైఫ్ సైన్సెస్ పరిశ్రమ యాజమాన్యాన్ని అభినందించారు. గ్రామాల భివృద్ధికి పరిశ్రమలు సామాజిక ద్రుకృతంతో ముందుకు రావాలని పరిశ్రమల వర్గాల వారికి ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేష్ గౌడ్, సర్పంచులు అంతరెడ్డిగారి లావణ్య శ్రీనివాస్‌రెడ్డి, కొరివి అంజనేయులు, జనార్దన్, రేఖ కృష్ణ, చిట్ల సత్యనారాయణ, ఖదీర్, శివరాజ్, ఎంపీటీసీలు సంతోషి మహేష్, స్వాతి ప్రభాక ర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజేష్, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎంపీ మాణిక్‌రెడ్డి వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ-జోగిపేట

మాజీ ఎంపీ దివంగత మాణిక్‌రెడ్డి 5వ వర్ధంతి వేడుకలను బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక హనుమాన్ చౌరస్తాలో మాణిక్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మాణిక్ రెడ్డి చేసిన సేవలు మరువలేని వని, పార్టీ అందోల్‌లో పెద్ద దిక్కును కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆందోల్ ఎంపీపీ జోగు బాలయ్య, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ ప్రవీణ్, మాజీ జెడ్పీటీసీ అర్జునయ్య, మాజీ ఎంపీపీ రామాగౌడ్, మాజీ మార్కెట్ చైర్మెన్ డిబి. నాగభూషణం, డాకూర్ మాజీ సర్పంచ్ ఏ.శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌పి గ్యాస్ ఆధ్వర్యంలో ఉచిత సేవా శిబిరం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



సురక్ష, సౌలభ్యాలపై వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నామని ఎస్‌విఎస్ గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ నరేష్ అన్నారు. బొల్లారంలోని హనుమాన్ టెంపుల్ దగ్గర వినాయక మండపంలో 'సురక్ష, సౌలభ్యాల'పై వినియోగదారులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ వినియోగదారులకు గ్యాస్ స్టవ్‌లకు ఉచితంగా సర్వీస్ చేస్తున్నామని ప్రతి ఒక్క వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తున్నా మన్నారు. ఎస్‌విఎస్ గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

చెప్పాడు.. చేశాడు



జహీరాబాద్‌లో కాంగ్రెస్‌ను ఖాళీ చేయిస్తానన్న మంత్రి

- ప్రణాళిక ప్రకారం కాంగ్రెస్ పార్టీపై దెబ్బ
- నియోజకవర్గంలో క్రమంగా ఖాళీ అవుతున్న పార్టీ
- శరవేగంగా మారుతున్న జహీరాబాద్ రాజకీయం

నవతెలంగాణ-జహీరాబాద్

'జహీరాబాద్ నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీలకు అభ్యర్థులే లేకుండా చేస్తా' అని మంత్రి హరీశ్‌రావు గతంలో బహిరంగంగానే ప్రకటించారు. అందుకు అనుగుణంగా ప్రణాళిక ప్రకారం పావులు కదుపుతున్నారు. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి.. అన్ని వర్గాల వారిని ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్‌లోని పెద్ద లీడర్లు బీఆర్ఎస్‌లో చేరడం.. దీనికితోడు నియోజకవర్గంపై మంత్రి ప్రత్యేక దృష్టి సారిస్తుండడంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. దీంతో నియోజకవర్గంలో ఎంతో బలంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ.. నేడు బలహీనమైంది.

జహీరాబాద్ నియోజకవర్గం రాష్ట్రంలోనే కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా పేరు గాంచింది. అయితే మాజీ మంత్రి, కీర్తిశేషులు ఎండి.ఫరీదోద్దీన్‌ను బీఆర్ఎస్‌లో చేర్చుకున్న నాటినుంచి నేటి వరకు అడుగడుగునా కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ చెక్ పెడుతూ వస్తున్నది. ఫరిదోద్దీన్ మృతి అనంతరం నియోజకవర్గంపై మంత్రి హరీశ్‌రావు పూర్తి స్థాయిలో దృష్టి సారించారు. వార్డుస్థాయి సభ్యుల నుంచి రాష్ట్రస్థాయి నాయకుల వరకు ప్రతీ ఒక్కరిని పేరుతో పిలవడం.. వారి బలహీనతలను తెలుసుకొని ఎప్పటికప్పుడు సాయం చేయడం లాంటి కార్యక్రమాలతో ప్రజల మనసు దోచుకున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి గీతారెడ్డి అనారోగ్యం కారణంగా హైదరాబాద్‌కి అంకితం అయ్యారు. అప్పటికే రెండు గ్రూపులుగా గీతారెడ్డి, నరోత్తం వర్గం ఉండడాన్ని గ్రహించి.. మాజీ మంత్రి మహమ్మద్ ఫరీదోద్దీన్ తనయుడు టీఎస్ఐడీసీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్ ప్రోత్సలంతో నరోత్తంను ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేర్పించారు. నాటినుంచి నరోత్తం వర్గానికి చెందిన నియోజక వర్గంలోని సర్పంచులు, ఎంపీటీసీలు బలమైన ప్రజాప్రతినిధులు రోజువారిగా బీఆర్ ఎస్‌లో చేరుతూనే ఉన్నారు. ఒకేసారి 600 మంది కార్యక ర్తలతో నరోత్తం ప్రగతిభవన్‌లో సమావేశం ఏర్పాటు చేసి హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరడం గమనార్హం. ఇటీవలే మైనార్టీ వర్గానికి చెందిన బలమైన నాయకులు మహమ్మద్ తన్వీర్, నరోత్తంల సమక్షంలో భారీ సంఖ్యలో ప్రగతిభవన్‌లో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. నియోజ కవర్గంలోని జహీరాబాద్, ఝరాసంగం, కోహిర్, మొగుడం పల్లి, న్యాల్కల్ మండలాలకు చెందిన ప్రముఖులను బీఆ ర్ఎస్‌లో చేర్చుకున్నారు. సామాజిక ఉద్యమకారుడు ఢిల్లీ వసంత్ కూడా తన అనుచరులతో ఇప్పటికే బీఆర్ఎస్‌లో చేరారు.



మంత్రి సమక్షంలో ఇటీవలే బీఆర్ఎస్‌లో చేరిన నరోత్తం వర్గం..

నరోత్తం వర్గంపై దృష్టి పెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావులు.. ఎప్పటికప్పుడు చర్చలు జరిపి ఆయా నాయకులకు సంప్రదిస్తూ కాంగ్రెస్ పార్టీని పూర్తిస్థాయిలో కనుమరుగు చేసేందుకు ప్రణాళిక రూపొందించుకున్నట్టు తెలుస్తుంది. నియోజకవర్గంలోని కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన ప్రముఖ నాయకులు కూడా హరీశ్‌రావుతో టచ్‌లో ఉన్నట్టు తెలుస్తుంది. ప్రముఖ నాయకుల అనుచరులను ఒక్కొక్కరిగా బీఆర్ఎస్‌లో చేర్చుకోవడంతో ఎన్నికల నాటికి ఆ నాయకులందరూ కూడా బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకుంటారన్న ప్రచారం ముమ్మరంగా సాగుతుంది. ఇప్పటికే వివిధ పార్టీల నాయకులందరూ బీఆర్ఎస్‌లో చేరడంతో కారులో ఓవర్ లోడ్ అయది అన్న ప్రచారమూ సాగుతున్నది. కాగా ఎన్నికలు వచ్చేసరికి ఇంకా శరవేగంగా జహీరాబాద్ రాజకీయాల్లో మార్పులు రాబోతున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు.

ఫొటో ఒక మధుర స్మృతి

- ఫోటోగ్రాఫర్ల సమస్యల పరిష్కారానికి కృషి
- రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మెన్ చింతా ప్రభాకర్
- ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం









నవతెలంగాణ-సంగారెడ్డి

ఫోటో ఒక మధుర స్మృతి అని, గడచిన జ్ఞాపకాల తీపి గుర్తని రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మెన్ చింతా ప్రభాకర్ అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ఫోటోగ్రఫీ డే కార్యక్రమంలో చింతా ప్రభాకర్, కలెక్టర్ శరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన చాయా చిత్ర ప్రదర్శనను వారు ప్రారంభించారు. అనంతరం చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. ఫోటో ఒక తీపి జ్ఞాపకమని, నేడు సాంకేతికత పెరిగి, సెల్ ఫోన్లలో ఫోటోలు తీయడం జరుగుతుందని, దాంతో కొంతవరకు ఫోటోగ్రాఫర్ల పరిస్థితి ఇబ్బందిగా మారిందన్నారు. ఫోటోగ్రాఫర్లు పలు సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బరోసా ఇచ్చారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ మాట్లాడుతూ.. ఒక్క ఫోటో వేయి భావాలను పలికిస్తుందని, ఏ కార్యక్రమాల్లోనైనా ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ ఉంటేనే హుషారుగా ఉంటుందన్నారు. ప్రతీ ఈవెంట్‌కు ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ కావాలని కోరుకుంటామని, ఆ సంస్కృతి ఇంకా కొనసాగుతూనే ఉందన్నారు. ఇది అంతం కాదని, ఆరంభం మాత్రమే నన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్న వారు ముందుకు వెళ్తుంటార'న్నారు.సెల్ ఫోన్ వచ్చినా కెమెరాతో తీసిన ఫోటోలకు, వీడియోలకు ఇంకా డిమాండ్ ఉందన్నారు. ప్రేమానుభూతులకు నిదర్శనంగా ఫోటో నిలుస్తుందన్నారు. ఫోటోగ్రాఫర్లు ఆధునిక మెళుకువలు నేర్చుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. వారి సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం తరఫున తన వంతు సహకారాన్ని అందిస్తామని కలెక్టర్ తెలిపారు.అనంతరం ఫోటోగ్రాఫర్లను సన్మానించారు. అంతకుముందు చాయా చిత్ర ప్రదర్శనను అదనపు కలెక్టర్లు మాధురి, చంద్రశేఖర్, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులు తిలకించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీహరి, డిపిఆర్ఓ విజయలక్ష్మి, జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ ఆరీఫ్, సెక్రెటరీ సత్య నారాయణ, బీరా యాదవ్, నగేష్, కూన వేణు , జగన్, కౌన్సిలర్లు, సీనియర్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు : ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని పటాన్ చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో అర్హులైన ఫోటోగ్రాఫర్లకు లబ్ధి చేకూరుసామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మెన్ రాములు గౌడ్, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణ యాదవ్, ఉపాధ్యక్షులు వీరన్న, ప్రతినిధులు పవన్, సునీల్, మహిపాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శంకర్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం అందోల్, జోగిపేట మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ డాకురే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జోగిపేట-అందోల్ మండల ఫోటో, వీడియో ఫోటో వీడియో గ్రాఫర్ యూనియన్ అధ్యక్షులుగా సంగమేశ్వర్,గౌరవ అధ్యక్షులు, శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మోషే, ప్రేమ్, ప్రధాన కార్యదర్శిగా రఘు, మనీష్, కోశాధికారిగా శ్రీకాంత్ కన్నాలను ఎన్నుకున్నారు.

సదాశివపేట : సదాశివపేట ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగుల విజయకుమార్ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఒకప్పుడు రీల్స్‌తో ఫోటోలు తీసే స్థాయి నుంచి ఇప్పుడు చిన్న మెమరీ కార్డుతో వందలాది ఫోటోలు తీసేస్తాయికి ఫోటోగ్రఫీ రంగం చేరుకుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు బిట్ల రాజు, జయ చింతన్, కర్ణాకర్, సంగమేశ్వర్, సత్యనారాయణ, షేక్ ఇస్మాయిల్, శివశంకర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

పేద ప్రజల ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని గాంధీనగర్ కాలనీలో నూతనంగా నిర్మించనున్న పీహెచ్‌సీ సబ్ హెల్త్ సెంటర్‌కు మున్సిపల్ చైర్మెన్ కొలను రోజా బాల్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల చెంతకే మెరుగైన వైద్య సేవలను తీసుకువస్తున్నదన్నారు. ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తూ సబ్ హెల్త్ సెంటర్‌లను ఏర్పాటు చేస్తున్నదని వెల్లడించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చంద్రారెడ్డి ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి,కమిషనర్ సంగారెడ్డి, బీఆర్ఎస్ బొల్లారం మున్సిపల్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, స్థానిక వార్డు కౌన్సిలర్ చంద్రయ్య, గోపాలమ్మ, బీరప్ప యాదవ్, మాజీ ఎంపీటీసీ రత్నం,నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, యాదిరెడ్డి, బీఆర్‌టీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నీలం మధుకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని పాదయాత్ర



నవతెలంగాణ-జిన్నారం

పటాన్చెరువు నియోజకవర్గం బీఆర్ఎస్ నేత నీలం మధు ముదిరాజ్‌కు ఎమ్మెల్యే టిక్కెట్ కేటాయించాలని కోరుతూ దేవాలయాల దర్శనానికి బయలుదేరిన యువకుల పాదయాత్రను జిన్నారం మండలం ఎన్ఎంఆర్ యువసేన బృందం ప్రత్యేకంగా కలిసి సన్మానించింది. చాముండేశ్వరి దేవాలయం వరకు సాగిన పాదయాత్రలో జిన్నారం మండల ఎంఆర్ ఊట్ల సుంకరబోయిన మహేష్ బృందం తదితరులు పాల్గొన్నారు.

600 మంది విద్యార్థులకు ఉచితంగా బస్సు పాసులు పంపిణీ

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



మాజీ జడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మాజీ ఎంపీటీసీ, కౌన్సిలర్ బాలమణి రత్నం ఆధ్వర్యంలో బొల్లారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఆరు వందల విద్యార్థులకు ఉచితంగా బస్సు పాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. గత పదకొండు ఏండ్లుగా బాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ఈ సంవత్సరం విద్యార్థులకు ఉచితంగా బస్సు పాసులు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బీరప్ప యాదవ్, ఉపాధ్యాయులు,బాల్ రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మధుర పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

నవతెలంగాణ-హత్నూర



మండల పరిధిలోని మాధుర ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్టేషనరీతో పాటు బ్యాగులను భారత్ బయోటెక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ సంస్థ చైరెన్ హేమ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హేమ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు సహాయం చేయాలన్న సంకల్పంతో ప్రతీ యేడు కొన్ని పాఠశాలలను ఎంచుకొని బ్యాగులు స్టేషనరీ అందజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఉపేంద్ర, పాఠశాల ఉపాధ్యాయులు స్థానికులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

- 18 ఏండ్లు నిండితే ఓటు హక్కు నమోదు చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్
- నియోజకవర్గ కేంద్రాల్లో 5కే రన్, 2కే రన్

నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రతీ ఒక్కరు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. 'నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను, అది నా బాధ్యత' అని ప్రతీ ఓటరు తెలుసు కోవాలన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శనివారం 'నేను తప్పకుండా ఓటు వేస్తాను' అనే నినాదంతో ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో మహబూబ్‌సాగర్ చెరువు వద్ద నుంచి సమీకృత కలెక్టరేట్ సముదాయం వరకు నిర్వహించిన 5కే రన్ కార్యక్రమాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు కీలకమని, ప్రతీ ఒక్కరూ ఓటు విలువను తెలుసుకుని ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలన్నారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో అందరితో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ప్రతిజ్ఞ చేయించారు. 5కే రన్‌లో అదనపు కలెక్టర్లు మాధురి, చంద్రశేఖర్, డిఆర్ఓ నగేష్,జిల్లా అధికారులు, ప్రజలు, క్రీడాకారులు, యువత, యువజన సంఘాల సభ్యులు, పలు కళాశా లల విద్యార్థులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, ప్రజలు,ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆర్డిఓ వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎంఆర్ఎఫ్ పాఠశాల నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు 2కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆర్డీవో మాట్లాడుతూ.. ఓటు విలువ చాలా అమూల్యమైనదని.. ప్రతీ ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ వి. రఘు, ఎంపీడీవో సుమతి, తహసీల్దార్, వివిధ శాఖల అధికారులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని.. తమ ఓటు హక్కును వినియోగించుకుంటామని ప్రమాణం చేశారు.













రామచంద్రాపురం : ప్రజలకు ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యత తెలియజేయడానికి శనివారం అధికారులు 5కే రన్ నిర్వహించారు. రామచంద్రాపురం పట్టణంలోని గాంధీ విగ్రహం నుంచి పటాన్చెరు మైత్రి గ్రౌండ్ వరకు ఐదు కిలో మీటర్లు అధికారులు ఓటు హక్కు ప్రాధాన్యత తెలియజేస్తూ రహదారిపై పరుగులు తీశారు. నూతనంగా 18 ఏండ్లు దాటిన వారు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని, అదేవిధంగా ప్రతి ఒక్కరు ఎన్నికల్లో తమ విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా అధికారులు ప్రజలకు తెలియజేశారు. రిటర్నింగ్ ఆఫీసర్ దేవుజా, ఉప కమిషనర్ సురేష్, ఇన్చార్జ్ తహసిల్దార్ విశ్వేశ్వర్ మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జోగిపేట : 'నేను తప్పక ఓటు వేస్తాను' అనే నినాదంతో శనివారం ఉదయం జోగిపేట ఆర్డిఓ కార్యాలయం నుంచి 5కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జోగిపేట ఆర్డిఓ పాండు ఈ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటు హక్కు విలువ ఎంతో గొప్పదని, ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని మంచి నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. ఆర్డీవో కార్యాలయం నుంచి ప్రారంభించిన 5కే రన్ అన్నాసాగర్ గ్రామం వరకు కొనసాగింది. గెలుపొందిన వారికి నగదు బహుమతి అందజేశారు.కార్యక్రమంలో జోగిపేట మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, కమిషనర్ తిరుపతి, వైస్ చైర్మన్ ప్రవీణ్, ఉప తహసిల్దార్ మధుకర్ రెడ్డి, జోగిపేట సీఐ నాగరాజు, ఎంఈఓ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పుల్కల్ : 18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కును పొందాలని పుల్కల్ ఎంపీడీవో కార్యాలయం నుంచి శనివారం 5కే రన్ నిర్వహించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా విద్యార్థులు రన్‌లో పాల్గొన్నారు. పుల్కల్ మండల కేంద్రంలో సర్పంచ్ శ్రావణ్ కుమార్, కార్యదర్శి ధనలక్ష్మి గ్రామంలో పలు వీధుల గుండా తిరుగుతూ 18 ఏండ్లు నిండిన యువతీ యువకులు ఓటు హక్కును పొందాలని నివాదాలు చేస్తూ.. భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుల్కల్ ఎంపీటీసీ శ్రీనివాస్ చారి, మండల సూపరింటెండెంట్ శ్రీనివాస్, కేజీబీవీ పాఠశాల ఎస్ఓ ఇందిరా, పలు సంక్షేమ హాస్టల్ విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : ఓటు హక్కుపై అవగాహన కల్పించేలా మండల కేంద్రంలోని న్యాల్‌కల్ తహసీల్దార్ కార్యాలయం నుండి రెవెన్యూ అధికారులు, ఎంపీడీవో, ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు 2కే రన్ చేపట్టారు. 18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఇన్‌ఛార్జి తహసిల్దార్ రాజిరెడ్డి వివరించారు. న్యాల్‌కల్ ఎంపీడీవో వెంకటరెడ్డి, అధికారులు లాల్‌సింగ్, నాగభూషణం, శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది బిక్షపతి, విద్యార్థులు ఉన్నారు.

మెదక్ నవతెలంగాణ 3
ఆదివారం 20 ఆగస్టు 2023

వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లకు నిధులు మంజూరు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

తూప్రాన్ మండలంలో గత నెల రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లకు ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసినట్టు తూప్రాన్ తహసిల్దార్ విజయలక్ష్మి తెలిపారు. శనివారం తూప్రాన్ తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలోని 60 మంది లబ్దిదారులకు రూ.1,92,000 లు ప్రభుత్వం నుంచి మంజూరు అయినట్టు తెలిపారు. ఒక్కొక్క లబ్ధిదారునికి రూ.3200 చొప్పున మంజూరు చేయగా అందులో 44 మందికి నేరుగా వారి అకౌంట్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. మిగతా 16 మంది లబ్దిదారులకు శనివారం కార్యాలయంలో చెక్కులను అందజేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నాగరాజు, తూప్రాన్ మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు గౌడ్, కౌన్సిలర్ రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వెంకటేష్ యాదవ్, నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ స్థాయి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

నవతెలంగాణ-టేక్మాల్



అందోల్ నియోజకవర్గం పరిధిలోని అల్లాదుర్గం, రేగోడు, టేక్మాల్ మండలాల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావును జర్నలిస్టులు కోరారు. శనివారం హైదరాబాదులోని మంత్రి హరీశ్‌రావు నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఇళ్ల స్థలాలు కావాలని స్థానిక ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోక పోవడం వల్ల మీ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. జర్నలిస్టు నుంచి వచ్చిన అందోల్ ఎమ్మెల్యే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తారని ఎంతో ఓపికగా ఎదురు చూశామని, తమకు నిరాశ మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లాలో మెదక్, నర్సాపూర్, జహీరాబాద్, నారాయణఖేడ్‌ల ఎమ్మెల్యేలు నియోజకవర్గ కేంద్రాలలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను మంజూరు చేశారని, మండల కేంద్రంలో కాకుండా నియోజకవర్గ కేంద్రంలో అర్హులైన జర్నలిస్టుల అందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం, టేక్మాల్, రేగోడు మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు.

భూ చట్టాలపై రైతులకు అవగాహన

నవ తెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ పట్టణంలోని మున్సిఫ్ కోర్టులో శనివారం జడ్జి అనిత ఆధ్వర్యంలో రైతులకు భూ చటాలు, పోలీస్ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జడ్జి అనిత మాట్లాడుతూ భూ చట్టంలో భాగంగా ఆస్తిలో సగభాగం ఆడపిల్లలు పొందే అవకాశం ఉంటుందని రైతులకు వివరించారు. అనంతరం నర్సాపూర్ తహసీల్దార్ కమలాద్రి మాట్లాడుతూ రైతులకు నూతనంగా ప్రవేశపెట్టిన ధరణి ఉపయోగం గురించి రైతులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు స్వరూపారాణి, ఆనంద్ కుమార్, రాజు నాయక్‌లు ఉన్నారు.

జప్తి శివనూర్ వద్ద జాతీయ రహదారిపై కారు బోల్తా

నవతెలంగాణ-నార్సింగి



మండలంలోని జాతీయ రహదారి 44పై ప్రమాదాల పరంపర కొనసాగుతోంది. ఈ నెల 14న రెండు లారీలు, ఒక కారుకు మధ్య ప్రమాదం జరిగి వారం రోజులు కూడా కాలేదు మరో ప్రమాదం చోటు చేసుకుంది. నార్సింగి మండలం జప్తి శివనూర్ గ్రామం వద్ద బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. రహదారిపై పని జరుగుతున్న ప్రదేశంలో రోడ్డు ఇరు పక్కలా నూతనంగా రోడ్డు నిర్మాణం కొరకు తవ్వారు. శుక్రవారం సాయంత్రం అతి వేగంగా వచ్చిన మారుతి స్విఫ్ట్ కారు అదుపు తప్పి రోడ్డు కిందకు గుంతలో పల్టీలు కొట్టి పడిపోయింది. కారు పూర్తిగా ధ్వంసం అయ్యింది. ప్రమాదం జరిగిన తీరు చూసి అక్కడున్న వారు ఖంగు తిన్నారు. హుటాహుటిన అక్కడికి చేరుకుని కారులో ప్రయాణిస్తున్న వారిని బయటికి తీశారు. కారు ప్రయాణీకులు స్వల్ప గాయాలతో బయటపడడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పల్టీలు కొట్టడం వల్ల కారు పూర్తిగా ధ్వంసమైంది. జాతీయ రహదారిపై జరుగుతున్న ప్రమాదాలు ఎక్కువ శాతం మితి మీరిన వేగం కారణంగానే జరుగుతున్నాయని స్థానికులు తెలిపారు. వాహనాలు నడిపే వారు అతివేగంతో కాకుండా పరిమిత వేగంతో వాహనాలు నడిపితే ప్రమాదాలు జరగకుండా, తద్వారా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా కాపాడుకోవచ్చన్న విషయం గమనించాలన్నారు.

మహిళలు బ్యాంకు రుణాలు తీసుకొని ఆర్థికంగా ఎదగాలి

ఐకెపి డీపీఎం మోహన్

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్



మహిళ సంఘాల ద్వారా మహిళలు బ్యాంకులో రుణాలు తీసుకొని ఆర్థికంగా ఎదగాలని ఐకెపి డీపీఎం మోహన్ అన్నారు. శనివారం పెద్దశంకరంపేటలోని స్త్రీ శక్తి భవనంలో మహిళ సమైక్య సంఘాల సభ్యులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం రుణాలను అందజేస్తుందని మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. తొందరలోనే మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో మగ్గం వర్క్, కుట్లు, అల్లికలు శిక్షణ కేంద్రం చేపట్టడం జరుగుతుందని ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ కవిత, ఐకెపి ఎపిఎం గోపాల్, ఐసిడిఎస్ సూపర్వైజర్ భాగ్యమ్మ, సీసీలు నిరంజన్, లక్ష్మణ్, యోహాన్, సుమిత్ర, సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దూకుడు పెంచిన అందోలు ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

నవ తెలంగాణ-టేక్మాల్



ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది ఆందోళన ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ దూకుడు పెంచారని చెప్పాలి. కాంగ్రెస్ పార్టీకి కంచుకోటలాగా ఉన్న టేక్మాల్ మండలంలోని గ్రామాలలో తనదైన శైలిలో పావులు కలుపుతున్నారు. ఎదుటివారికి ప్రతిపక్ష పార్టీలకు నిద్ర కరువయ్యేలా చేస్తున్నారు. రాత్రికి రాత్రి గ్రామాలలో పర్యటనలు జరిపి పార్టీలోకి వచ్చే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. మండలంలోని అచ్చన్న పల్లి గ్రామానికి చెందిన 15 మంది యూత్ నాయకులు ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సమక్షంలో పార్టీలో చేరారు. ధనూర్ గ్రామానికి చెందిన 30 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అధ్యక్షతన, ఎమ్మెల్యే ఎల్లవేలలా అందుబాటులో ఉంటూ నియోజకవర్గ ప్రజలకు సేవలందించడం హర్షనీయమన్నారు అందుకే పార్టీలో చేరడం జరిగిందన్నారు. టేక్మాల్ మండల అధ్యక్షులు వీరన్న, ప్రధాన కార్యదర్శి అవినాష్, అర్జునపల్లి సర్పంచ్ కవిత అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు

యావపూర్‌లో తుడిచి పెట్టుకుపోయిన కాంగ్రెస్

రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్టు రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. తూప్రాన్ మండలం యావాపూర్ గ్రామానికి చెందిన గత రెండు రోజుల క్రితం తూప్రాన్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ స్వామితో సహా సుమారు 50 మంది నాయకులు పార్టీలో చేరిన విషయం తెలిసిందే. కాగా గ్రామంలో ఉన్న మరికొంతమంది నాయకులను గ్రామ ఎంపీటీసీ సంతోష్ రెడ్డి, తూప్రాన్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కావేరిగారి భగవాన్‌రెడ్డిల ఆధ్వర్యంలో శనివారం వంటేరు ప్రతాపరెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేపడుతున్న సంక్షేమ పథకాలతో ప్రజలంతా ఆనందంగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి చేపడుతున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి కనీసం ఉనికి కూడా లేకుండా పోతుందని సంక్షేమ పథకాలకు అండగా ఉండాలని లక్ష్యంతో కేసీఆర్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్న ఆశయంతో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్టు ఆయన తెలిపారు. యావపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అనేది లేకుండా చేశారని పేర్కొన్నారు. నాయకులు సత్యనారాయణ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు గౌడ్ లతోపాటు పెద్ద ఎత్తున నాయకులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రానికి చెందిన దండు జ్యోతి (45) రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని మండల కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, నసీరుద్దీన్, భూమా గౌడ్, పంజా బాబు, జాల రవి, మావురం లక్ష్మణ్, దండు ప్రభాకర్, మాసుల సిద్ధ రాములు పాల్గొన్నారు.

ఇంటర్‌లో ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్లు

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరేందుకు స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నట్లు ప్రిన్సిపాల్ భిక్షమయ్య, వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణిలు తెలిపారు. గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరాలనుకున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అడ్మిషన్లు పొందేందుకు ఈ నెల 31 వరకు అవకాశం ఉంటుందని వారు తెలిపారు.

పాఠశాల పిల్లల పరిస్థితి ఏంటి?





మధ్యాహ్నం భోజన సమయంలో మంచినీళ్లకు పిల్లల ఇబ్బందులు

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో ప్రాథమిక, జెడ్పీహెచ్ఎస్ రెండు పాఠశాలలు కూడా ఒకే దగ్గర కొనసాగుతున్నాయి. ఈ పాఠశాలలో ప్రభుత్వం ద్వారా బోరు నిర్మాణంతో పాటు మోటారు ఉన్నా పైప్ లైన్ లీకేజీల వల్ల ప్రైమరీ పిల్లలకు త్రాగునీరు వసతి కనుమరుగైంది. పాఠశాలలో మధ్యాహ్న భోజనం సమయంలో పిల్లలు స్కూలు బయట ఉన్న ఎల్లమ్మ ఆలయం వద్దకు పరుగెత్తి నల్లా నీళ్లకై తోపులాడుకుంటారు. ఒకవేళ కరెంటు పోతే అక్కడ పిల్లల పరిస్థితి అధోగతే. ఈ కారణంగా ప్రైమరీ పాఠశాల విద్యార్థులు నిత్యం మధ్యాహ్నం భోజనం సమయంలో నానా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ పాఠశాల కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మన ఊరు మనబడి పథకంలో ఎంపిక అయింది. అయినా ఈ పిల్లలకు సమస్య పరిష్కారం కాలేదు. దీనికి పిల్లల తల్లిదండ్రులు చాలాసార్లు బోధకులకు కాంట్రాక్టర్లకు విన్నవించినా సమస్యకు పరిష్కారం లభించలేదు.

ఖర్చయిన నిధులు ఏమైనట్లు

పనులు నడుస్తున్నాయని తెలపడమే కానీ పిల్లలు రోడ్డు వెంబడి పరిగెత్తుతూ ఉంటే నిధులు ఏమైనట్లు ఎక్కడకు వెళ్లినట్లు అని పిల్లల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు వాపోతున్నారు

డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

- గురుకుల, కేజీబీవీలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలి
- 23న సీఎం హామీ ఇవ్వాలి
- ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి ఎస్ఎఫ్ఐ నాయకుల వినతి

నవతెలంగాణ-మెదక్



డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, గురుకుల, కేజీబీవీలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ కోరారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో రెండే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఉండడం వల్ల అనేక మంది విద్యార్థులు డిగ్రీ చదివేందుకు దూర ప్రయాణం చేయలేక మధ్యలోనే చదువును ఆపేస్తున్నారని తెలిపారు. తూప్రాన్ పట్టణంలో డిగ్రీ కళాశాల లేక అనేకమంది విద్యార్థులు ఇంటర్‌తోనే ఆపేస్తున్నారని, పై చదువులు చదవడానికి ప్రైవేట్ కళాశాలలకు వెళ్లలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. తూప్రాన్ పట్టణంలో మూడు ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. పై స్థాయికి చదువుకొని వెళ్లాలంటే వేలల్లో ఫీజులు కడితేనే తప్ప పై చదువులు చదవలేక పోతున్నారన్నారు. ముఖ్యమంత్రి తూప్రాన్ పట్టణంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశామని హామీ ఇచ్చారు కానీ ఇప్పటివరకు డిగ్రీ కాలేజ్ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. అలాగే రామాయంపేట మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల లేక అనేకమంది విద్యార్థులు చాలా దూరమైన సిద్దిపేట, కామారెడ్డి వెళ్తున్నారని లేదంటే చదువు మానేస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్‌కు డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయలని వినతి పత్రాలు ఇచ్చిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. తూప్రాన్, రామయంపేట మండల కేంద్రాలలో డిగ్రీ కళాశాల ఏర్పాటయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మెదక్ జిల్లాలో గురుకుల కేజీబీవీ పాఠశాలలకు సొంత భవనాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జిల్లావ్యాప్తంగా 15 కేజీబీవీలు ఉండగా వాటికి సొంత భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల వేలాదిమంది విద్యార్థులతో చలో కలెక్టరేట్, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులను ముట్టడి కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ నెల 23న కలెక్టరేట్ ఎస్పీ ఆఫీసులను ప్రారంభోత్సవానికి వస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ నూతన భవనాలను ఏర్పాటు చేస్తామని సభలో హామీ ఇస్తూ వాటిని శంకుస్థాపన చేయాలని లేనియెడల ముఖ్యమంత్రి కాన్వాయ్‌ను అడ్డుకుంటామని హెచ్చరించారు. అక్రమ అరెస్టులు చేయిస్తే ముఖ్యమంత్రి సభ అయిపోయాక వేలాది మంది విద్యార్థులతో చలో కలెక్టరేట్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులను ముట్టడి చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జగన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ ఫోటోగ్రఫీ అవార్డుకు ఎంపికైన విద్యార్థుల ఫోటో





నవతెలంగాణ-వెల్దుర్తి

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండలంలోని రామంతపూర్ తాండా పాఠశాల విద్యార్థులు గిరిజన వేషాధారణతో జాతీయ పతాకాన్ని చేతబూనిన ఫోటో ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవం సందర్భంగా ఎంపిక చేసిన అవార్డుకు ఎంపికైంది. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా వారు స్వాతంత్ర్య దినోత్సవంకు సంబంధించి నిర్వహించిన జాతీయ స్థాయి ఫోటోగ్రఫి పోటీల్లో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రతిబింబించే జూబ్లీలెంట్ మూడుల దీంపై నేషనల్ ఫోటో కాంటెస్ట్ కోసం మాసాయిపేట మండలం రామంతపూర్ తాండ ఎంపీపీఎస్ నుంచి జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ సహకారంతో 15 ఆగస్టు 2023న గిరిజన వేషధారణలతో పాఠశాల గిరిజన విద్యార్థులు జాతీయ జెండాను గౌరవిస్తున్న ఫోటోగ్రాఫ్‌ను తీసి జాతీయ ఫోటో కాంటెస్ట్ 2023 కోసం సమర్పించారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నవీన్ కుమార్ శనివారం తెలిపారు. ఫౌండేషన్ ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పోటీ కోసం మొత్తం ఐదు ఫోటోలు సమర్పించగా ఎంపీపీ ఎస్ రామంతపూర్ తాండ స్కూల్ ఫోటోగ్రాఫ్ గిరిజన పిల్లలు వేషధారణతో జాతీయ గీతాలాపన చేస్తున్న గిరిజన విద్యార్థుల ఫోటో ప్రశంస అవార్డుకు ఎంపికైనట్లు తెలిపారు. భవిష్యత్తులో నిర్వహించే అనేక కార్యక్రమాల్లో పాఠశాల విద్యార్థులను ఫౌండేషన్ తరపున ప్రోత్సహిస్తామని తెలిపారు శుక్రవారం విజయవాడలో బారోత్సవ భవన్‌లో నిర్వహించిన 184 వ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకల్లో డాక్టర్ జె బి రావు డైరెక్టర్ నేషనల్ మెడికల్ కమిషన్, న్యూఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ సభ్యులు శ్రీ మండలి బుద్ధ ప్రసాద్, విజయవాడ మాజీ లోకసభ సభ్యులు గోకరాజు గంగరాజుల చేతుల మీదుగా జిఎంఆర్ వరలక్ష్మి ప్రతినిధి శ్రీనివాస్ కుడిపూడి ఈ అవార్డును అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తాండ ప్రజలు జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారిని పాఠశాల ఉపాధ్యాయుల బృందాన్ని అభినందించారు.

21న జిల్లా కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలి

ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు నాచారం శేఖర్

నవతెలంగాణ-గజ్వేల్



ఎస్ఎస్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిద్దిపేట జిల్లా కమిటీ అధ్వర్యంలో 21న జరిగే సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయా లని ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు నాచారం శేఖర్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను చిన్న చూపు చూస్తుందన్నారు. ఇప్పటి వరకు విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్, ఐదు వేల కోట్లకు పైగా పెండింగ్ ఉన్నందున విద్యార్థులు నష్టపోతున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా చేసిన సైకిల్ యాత్రలో యాత్ర బృందానికి ప్రతీ హాస్టల్లో, స్కూల్లో, కళాశాలలో అనేక సమస్యలతో స్వాగతం పలికాయన్నారు. మన ఊరు మన బడి అభివృద్ధి పథకం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారిందన్నారు. కేజీ టు పిజి ఉచిత విద్య పత్రిక ప్రకటనలకే పరిమితమైందన్నారు. సాంఘీక సంక్షేమ హాస్టల్లో సార్లే కరువయ్యారన్నారు. మోడల్ స్కూల్లో మౌలిక సదుపాయాలే లేవన్నారు. సంక్షేమ, కేజీబివి హాస్టల్స్‌కు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని, ఇలా జిల్లా వ్యాప్తంగా అనేక సమస్యలు ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర దృష్టికి వచ్చాయన్నారు. కావున విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిద్దిపేట జిల్లా కలెక్టరు కార్యాలయం ముట్టడిని ఆగస్ట్ 21న జిల్లా కమిటీ అధ్వర్యంలో చేపట్టబోతున్నామని తెలిపారు. ఈ ముట్టడికి మేధావులు, విద్యాసంస్థలు సహకరించాలన్నారు. విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ముట్టడినీ వియవంతం చేయాలని శేఖర్ కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షులు వేముల ప్రవీణ్, సహాయ కార్యదర్శి కోనేరు ప్రవీణ్ నాయకులు రాజశేఖర్, భారత్ పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన అధికారులపై ఎంపీపీ ఆగ్రహం

గ్రామాలలో ప్రజల సమస్యలను పరిష్కరించాలి

ఎంపీపీ జంగం శ్రీనివాస్

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్:



పెద్ద శంకరంపేట మండల పరిధిలోని ఆయా శాఖల అధికారులు విధులు సక్రమంగా నిర్వహించడం లేదని వారిపై ఎంపీపీ జంగం శ్రీనివాస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పెద్ద శంకరంపేటలోని ఎంపీపీ సమావేశ మందిరంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు తమ పనితీరును మార్చుకొని ప్రజలకు సేవలు అందించాలన్నారు. పనితీరు మార్చుకోకుంటే ఉన్నతాధికారులకు సమాచారం అందించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అంగన్వాడి సూపర్వైజర్లు మండలంలో సక్రమంగా పనిచేయడం లేదని ఎలాంటి సమాచారాన్ని ప్రజాప్రతినిధులకు ఇవ్వడం లేదని ఆయన వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ అధికారుల పనితీరుపై కూడా ఎంపీపీతో పాటు పలువురు మండల సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాలలో ఎస్డిఎఫ్. సిడిపి పనులను ప్రజా ప్రతినిధులు అధికారులు తొందరగా పూర్తి అయ్యేలా చూడాలని ఎంపీపీ సూచించారు. గ్రామాలలో వచ్చే పెన్షన్లకు సంబంధించి రెండు రోజుల్లో ఆన్లైన్ చేసుకోవాలని ఎంపీడీవో రఫిక్ ఉన్నీసా సూచించారు. అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామాలలో కలిసి పని చేస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయడంతో పాటు గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎంపీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా తహసీల్దార్ గ్రీస్ బాయి, ఆర్ఐ శంకరప్ప, మండల రైతు బంధు అధ్యక్షుడు సురేష్ గౌడ్, ఎంపీటీసీలు వీణ, సుభాష్ గౌడ్, దత్తు, దామోదర్, రాజు ఆయా గ్రామాల సర్పంచులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు పకడ్బందీ భద్రత ఏర్పాట్లు చేయాలి

రాజన్న సిరిసిల్ల జోన్ డీఐజీ కే రమేశ్ నాయుడు ఐపిఎస్

నవతెలంగాణ-మెదక్





తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్ర శేఖర్ రావు మెదక్ పర్యటన సందర్భంగా పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేయాలని రాజన్న సిరిసిల్ల జోన్ డీఐజీ కే రమేశ్ నాయుడు ఐపిఎస్ పోలీసులను ఆదేశించారు. శనివారం మెదక్ జిల్లా కేంద్రానికి చేరుకొని ఏర్పాట్లను పరిశీలించారు. ఇందులో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయాన్ని, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ సముదాయాన్ని, బహిరంగ సభా స్థలాన్ని సందర్శించారు. అనంతరం నూతనగా నిర్మిస్తున్న జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయ పనుల పురోగ తిపై జిల్లా ఎస్పి పి.రోహిణి ప్రియదర్శినిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సీఎం సభా వేదిక, రాకపోకల రూట్ మ్యాప్ ఏరియాని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అన్ని కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, అవసరమైన అన్నీ జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పోలీస్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డిఎస్పి ఫణీంద్ర, తూప్రాన్ డిఎస్పి యాదగిరి రెడ్డి, మెదక్ పట్టణ సిఐ వెంకట్, మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి , ఎస్బి సిఐ దిలీప్ కుమార్, ఆర్ఐలు అచ్యుత రావ్, నాగేశ్వర్ రావ్, సిఐ విజయ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ-మెదక్





బీజేపీకి చెందిన మాజీ కౌన్సిలర్, మాజీ జెడ్పీటీసీ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. శనివారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్ సమక్షంలో మంత్రి హరీశ్ రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మెదక్ పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ చంద్రకళ రవి యాదవ్, మెదక్ మండలం మాజీ జడ్పీటీసీ కిషన్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే:

మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి చెక్కులను 132 మంది లబ్దిదారులకు రూ.4,44,400 విలువ చేసే చెక్కులను అందజేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మెదక్ పట్టణం, మెదక్ మండలం, హవెలిఘనపూర్ మండలాలకు చెందిన పలు గ్రామాల్లో 132 ఇల్లు కూలిపోయినట్లు తెలిపారు. అనంతరం నియోజకవర్గంలోని పాపన్నపేట, మెదక్, హవేలిఘనపూర్ మండలాలకు చెందిన 67 మంది లబ్దిదారులకు రూ.21,29,500 విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ లావణ్య రెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మెదక్ పట్టణ, మెదక్, హవేలీఘనపూర్ మండలాల పార్టీ అధ్యక్షులు గంగాధర్, అంజగౌడ్, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, వసంత్ రాజ్, ఆర్కే శ్రీనివాస్, లక్ష్మీనారాయణ గౌడ్, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఉమర్, నాయకులు లింగ రెడ్డి, ప్రభు రెడ్డి, మోచి. కిషన్, స్వామి, జుబేర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఏఎంసీ డైరెక్టర్ సాయిలు, నాయకులు లింగారెడ్డి, రవీందర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐను సన్మానించిన ఉపసర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-నార్సింగి



స్థానిక పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్ఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్‌ను నార్సింగి మండలం శంకాపూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోలీస్ స్టేషన్లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శంకాపూర్ గ్రామ ఉప సర్పంచ్ అనిల్ గౌడ్, పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు దుర్గా రెడ్డి, రైతు బంధు కో ఆర్డినేటర్ మోహన్ రెడ్డి, వార్డు సభ్యులు పద్మా నర్సింలు, లక్ష్మి, మల్లేష్, రేఖ మహేష్ గౌడ్, లక్ష్మి స్వామి, పార్టీ నాయకుడు పర్శు రామ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మాల మహానాడు యువజన విభాగం ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్

నవతెలంగాణ-నర్సాపూర్



జాతీయ మాల మహానాడు యువజన విభాగం మెదక్ జిల్లా ఉపాధ్యక్షులుగా కౌడిపల్లి మండలం తునికి గ్రామానికి చెందిన తలారి శ్రీకాంత్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కల్లూరి సంజీవ్ చేతుల మీదుగా నియామక పత్రము అందజేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా యువజన విభాగ ఉపాధ్యక్షులు శ్రీకాంత్ మాట్లాడుతూ, దళితుల పట్ల జరుగుతున్న అన్యాయాలను అరికట్టేందుకు కృషి చేస్తానన్నారు. దళిత జాతి బిడ్డల కోసం నిరంతరం పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు మెదక్ జిల్లా యువజన అధ్యక్షుడు దాడిగా నరేష్, కౌడిపల్లి అధ్యక్షుడు శివయ్య, నర్సాపూర్ అధ్యక్షుడు గోవుయాదగిరి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో దుబ్బాక మరింత అభివృద్ధి

నవతెలంగాణ-మిరు దొడ్డి



మెదక్ ఎంపీ సిద్దిపేట జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుందని టిఆర్ఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ కార్యదర్శి రాయ్యకం శ్రీరాములు అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్య మంత్రి కేసీఆర్ చొరవతో ప్రతి ఇంటింటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానికి దక్కిందన్నారు. దివంగత నేత రామలింగారెడ్డి మృతి చెందిన తర్వాత దుబ్బాక ను మరింత అభివృద్ధిలో తీర్చిదిద్దినది మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అని అన్నారు రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపు ఖాయమని దీమా వ్యక్తం చేశారు. ఇందుకుగాను నియోజకవర్గంలోని బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

రోడ్డుపై గుంతలలో నిలిచిన నీళ్లలో వరి నాట్లు వేసి నిరసన

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మండల పరిధిలోని పెద్దరాజుపేట-పోతిరెడ్డిపల్లి గ్రామాల మధ్యలో ఉన్న మట్టి రోడ్డుపై వర్షానికి ఏర్పడిన గుంతలలో నిలిచిన నీళ్లలో శనివారం సీపీఐ ఆధ్వర్యంలో వరి నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కమిటీ సభ్యుడు కత్తుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి ఈ ప్రాంతం మీదుగా నిత్యం వందలాది మంది వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రజలు ప్రయాణికులు రోడ్డు సౌకర్యం లేక తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి వచ్చే బస్సు కూడా రాకపోవడంతో ప్రయాణం చేయాలంటే తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గర్నపల్లి బాలనర్సు, గర్నపల్లి కనకయ్య, రమేష్, రాజు, శ్రీకాంత్ మల్లయ్య, బాలమల్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలను సద్వినియోగించుకోవాలి



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ప్రయాణికులను సురక్షితమైన గమ్యాలను చేర్చడానికి ఆర్టీసీ వివిధ రకాల సేవలు అందిస్తుందని ప్రజలందరూ వాటిని వినియోగించుకొని వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేరాలని డిపో మేనేజర్ బి.సురేఖ అన్నారు. శనివారం డిపో లో వి బి ఓ (విలేజ్ బస్సు ఆఫీసర్స్) సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డి ఎం మాట్లాడుతూ ఆర్టీసీ సేవలను విస్తృతంగా గ్రామాల్లోకి తీసుకెళ్లడానికి ఆర్టీసీ రాయితీలు, బస్సు పాసులు అందజేస్తున్నామన్నారు. శుభకార్యాలకు ఆర్టీసీ బస్సులను బుక్ చేయాలని అమావాస్య, పౌర్ణమికి గానుగాపూర్, అరుణాచలం గజ్వేల్ నుండి స్పెషల్ బస్సులు నడుస్తాయన్నారు. బస్సు సౌకర్యాలలో ఏవైనా సమస్యలు ఉన్న గ్రామాలలో ప్రజల వద్దకే వచ్చి పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రయాణికులకు ఉపయోగపడే టీ-9 టికెట్ ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 9:00 గంటల వరకు నడుస్తాయన్నారు.రూ. 100 తో 60 కిలోమీటర్లు వెళ్లి రావచ్చని, 50 రూపాయలతో 30 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చన్నారు. ఈ విధంగా ప్రయాణికులకు డబ్బు ఆదావుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విలేజ్ బస్సు ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి, బి జే రెడ్డి, కృష్ణ, సిద్దిరాములు, ఎం స్ గౌడ్, స్వాతి, ఏస్ టి ఐ కనక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల పరిధిలోని గట్లమల్యాల ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు ఏ.మహేందర్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తిప్పని రమేష్ మాట్లాడుతూ పరిశుభ్రత, క్రమశిక్షణకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా ఉంటుందని చెప్పారు. నంగునూరు మండల వైస్ ఎంపీపీ కర్ణ కంటి రేణుక వేణుగోపాల చారి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో తమ వంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఉప సర్పంచ్ ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధిలో తల్లిదండ్రుల సహకారం తప్పనిసరి ఉండాలన్నారు. విద్యార్థులందరికీ గ్రామ సర్పంచ్ తన సొంత డబ్బులతో టై, బెల్టులను అందించారు. సమావేశంలో ఉపాధ్యాయులు బి. వెంకలక్ష్మీ, ఏ. కృష్ణవేణి, వెంకట్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక బీఆర్ఎస్‌లో వేడెక్కిన రాజకీయం

నవతెలంగాణ -దుబ్బాక









దుబ్బాక బీఆర్ఎస్‌లో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. మొన్నటి వరకు సాధారణంగా ఉన్న దుబ్బాక వాతావరణం గత 15 రోజులుగా అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఈసారి దుబ్బాక ఎమ్మెల్యే బరిలో ఉంటున్నాడు. కొంతకాలంగా ఎంపీ ప్రభాకర్ రెడ్డి దుబ్బాక నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి విస్తృత పర్యటన చేస్తున్నారు. బీఆర్ఎస్ అధిష్టానం ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికే దుబ్బాక టికెట్ కేటాయించేందుకు సిద్ధంగా ఉందని గత కొంతకాలంగా పార్టీ పెద్దలనుంచి సంకేతాలు వస్తున్నాయి. దుబ్బాక టికెట్ మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డికే కన్ఫామ్ అయ్యిందని, ఫస్ట్ లిస్టులో ప్రభాకర్‌రెడ్డి పేరే ఉందని సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో దివంగత దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి అభిమానులు, నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సోలిపేట సుజాత రామలింగారెడ్డి, కుమారుడు సతీష్ రెడ్డి సిద్దిపేటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో సమావేశమయ్యారు. ఆ వెంటనే మంత్రి హరీశ్‌రావును కలవడం నియోజవర్గంలో తీవ్ర చర్చనీయాంశమైంది. తమలో ఒకరికి దుబ్బాక టికెట్ ఇవ్వాలని మంత్రిని కోరినట్లు సోలిపేట అనుచరులు చెబుతున్నారు. మరో పక్క బీఆర్ఎస్ నాయకులు, ప్రజాహిత ఫౌండేషన్ చైర్మన్ మామిడి మోహన్‌రెడ్డి గత కొద్దిరోజులుగా నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్తూ తాను ఎమ్మెల్యే బరిలో ఉంటానని చెప్పుకుంటున్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి వెంకట నరసింహారెడ్డి కూడా బరిలో నిలుస్తాడని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో దుబ్బాక బీఆర్ఎస్ శ్రేణుల్లో సందిగ్ధత నెలకొంది. ఎవరికి టికెట్ వస్తుందా ఎవరికీ ప్రచారం చేయాలా అన్న అయోమయంలో పడ్డారు. పార్టీ అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చినా గెలిపించేందుకు కృషి చేస్తామని పలువురు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు అంటున్నారు. ఏది ఏమైనా సరే ఈసారి దుబ్బాకలో గెలిచేది బీఆర్ఎస్ పార్టీయేనని ఆ పార్టీ శ్రేణులు చెప్తున్నారు.

ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలి

- ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-తొగుట



ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఏ సమస్యలు ఉన్నా మండల స్థాయిలో పరిష్కరించుకోవాలన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎల్లారెడ్డి పేట సర్పంచ్ గోవర్ధన్ మాట్లాడుతూ సిద్దిపేట నుండి తొగుట మీదుగా జెబియస్ ఉదయం, మధ్యాహ్నం, సాయం త్రం బస్సులు నడపాలని కోరారు. జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే మండలం నుండి ఒక్క బస్సు లేదని అన్ని గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో ఆటోలను ఆశ్రస్తున్నారని అన్నారు. మండలంలోని గ్రామాలకు, సిద్దిపేట కు బస్సులు నడపాలని ఎన్నిసార్లు ఆయా గ్రామాల సర్పంచ్ కోరిన ఆర్టీసీ అధి కారులు పట్టించుకో డం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉదయం,మధ్యాహ్నం, సాయంత్రం బస్సులు నడపాలని సూచించారు. శ్రీనిధి నిధులలో అవినీతి జరుగుతుందని అధికారులు చర్యలు తీసుకోవాలని తుక్కపూర్ సర్పం చ్ చిక్కుడు చంద్రం కోరారు.ఎపిఓ సరిగ్గా విధులు నిర్వచనడాం లేదని బదలీ చేయాలిని కోరారు. మండలాన్ని అభివృద్ధిలో ముందంజలో ఉండేం దుకు అందరు కలిసి కట్టుగా పని చేయాలనిఎంపీ పీ సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారుల మధ్య ఎలాంటి సమస్యలు ఉన్న మండల స్థాయి లో పరిష్కరించుకోవలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొమురయ్య,ఎంపీడిఓ శ్రీధర్,వైస్ ఎంపీపీ శ్రీకాంత్ రెడ్డి, ఎంఈఓ యాదవ రెడ్డి,రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు బోధ నం కనకయ్య,సర్పంచ్ లు బొడ్డు నర్సింహులు, పాగాల కొండ ల్ రెడ్డి,కుంబాల వెంకటమ్మమంగ రేణుక నర్సింహులు,ప్రేమల చంద్ర రెడ్డి,ఎంపీటీసీ సూతరి లలిత రమేష్,గణపురం కల్పన మల్లేశం, వేల్పుల స్వామి,కొమ్ము శరత్,కో ఆప్షన్ సభ్యుడు ఎండి.కలి మెద్దీన్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అనాథలను అక్కున చేర్చుకున్న సుల్తానా

నవతెలంగాణ-దౌల్తాబాద్



తల్లిదండ్రులు, నానమ్మ మృతి చెందడంతో నాఅనేవారు లేకుండా అనాథలుగా మారిన ముగ్గురు ఆడపిల్లలను అక్కున చేర్చుకొని నేనున్నానంటూ చేదోడు వాదోడుగా నిలిచారు ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తానా ఉమర్. దౌల్తాబాద్ మండలం ఇందు ప్రియాల్ గ్రామంలో తల్లిదండ్రుల మృతి చెందిన ఆడపిల్లలను శనివారం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందు ప్రియాల్ గ్రామంలో దొడ్డి రేణుక- యాదగిరి దంపతులకు శిరీష(13), శ్రావణి(8), రిషిక(6) ముగ్గురు కూతుర్లు ఉన్నారు. వీరిది దళిత సామాజిక వర్గానికి చెందిన నిరుపేద కుటుంబం కావడంతో వ్యవసాయ కూలి పని చేసుకుంటూ ముగ్గురు ఆడపిల్లలను పెంచి పోషించుకుంటున్నారు. 2 సంవత్సరాల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ దొడ్డి రేణుక మృతి చెందింది. ముగ్గురు ఆడపిల్లలు తల్లి ప్రేమకు దూరమయ్యారు. ఇది జరిగిన నెల రోజులకే నానమ్మ బాలఎల్లవ్వ కూడా అనారోగ్యంతో మృతి చెందింది. అప్పటి నుండి ఈ ముగ్గురు పిల్లలను తానే చూసుకుంటూ వారికి కనీస అవసరాలు తీర్చుకుతూ చేదోడు వాదోడుగా నిలవడం జరిగిందన్నారు. నెల రోజుల వ్యవధిలోనే తల్లి, భార్య ఇద్దరు మృతి చెందడంతో యాదగిరి తీవ్ర మానసిక వేదనకు గురై తరచూ అనారోగ్యపాలవుతున్నాడు. గత వారం రోజుల నుండి తీవ్ర ఆరోగ్యం గురై గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ యాదగిరి శుక్రవారం రాత్రి మృతి చెందాడు. ఇప్పుడు ముగ్గురు ఆడపిల్లలు కనీసం వారి బాగోగులు చూసుకోవడానికి దిక్కులేని అనాథలుగా మిగిలిపోయారు. ఆడుతూ పాడుతూ గడపాల్సిన బాల్య వయసులోనే తల్లిదండ్రులు, నానమ్మ మృతి చెంది కుటుంబ సభ్యుల ప్రేమకు కరువయ్యారు.ఇలాంటి దుస్థితి ఏ పిల్లలకు రాకూడదని, వారి రోదనలు గ్రామస్తులను కంటతడి పెట్టిస్తున్నాయి. గతంలో మాదిరిగానే పిల్లలకు మరింత బాధ్యతయుతంగ సహకారం అందజేయడం ప్రస్తుతం ఆర్థిక సాయం చేయడం జరిగిందన్నారు. ముగ్గురు ఆడపిల్లలను చదివించడానికి కృషి చేస్తామన్నారు. ఇంకా మానవతావాదులు ఎవరైనా ముందుకు వచ్చి ఆడపిల్లలకు అండగా నిలిచి భరోసాను కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్యామల కుమార్, ఎస్ఆర్ ఫౌండేషన్ కోశాధికారి మహమ్మద్ ఉమర్,సంబగ స్వామి,వెంకటేష్ పాల్గొన్నారు.

సినీ నటుడు సుమన్ చేతుల మీదుగా కరాటే టోర్నమెంట్ బ్రోచర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - సిద్దిపేట



జపాన్ కరాటే అసోసియేషన్ షోటోకన్ సిద్దిపేట వారి అధ్వర్యంలో 37వ జాతీయ స్థాయి షోటోకన్ టి హెచ్ ఆర్ కరాటే కప్ పోటీలకు సంబంధించిన ప్రధాన పోస్టర్‌ను జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంస్థ చైర్మన్ సినీ నటుడు డా సుమన్ తల్వర్, తెలంగాణ స్టేట్ టోర్నమెంట్ జడ్జి రాపోలు సుదర్శన్ సమక్షంలో టోర్నమెంట్ బ్రౌచర్ ఆవిష్కరణ చేసినట్లు టోర్నమెంట్ ప్రధాన నిర్వాహకులు అంజనేయులు, భాగ్యరాజ్ మాస్టర్స్ తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ నేటి సమాజంలో ఆడపిల్లలకు జరుగుతున్న అఘాత్యాల అరికట్టడనకీ కరాటే ఎంతో దోహదపాటుతుందని, కరాటేతో మానసిక, బరువు నియంత్రణకు శారీరకంగా ఎదుగుదలకు ఉపయోగకరమని సుమన్ తెలిపినట్లు తెలిపారు. టోర్నమెంట్‌కు తెలంగాణ నుంచే కాకుండా వివిధ రాష్ట్ర నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్ని దిగ్విజయం చేయాలన్నీ కోరారు. కరాటే మాస్టర్స్ మహేశ్వర్, రాజయ్య, రాజు, రాజశేఖర్, పవన్ కళ్యాణ్, అశోక్, బ్లాక్ బెల్ట్ విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికే టికెట్ ఇవ్వాలి

నవతెలంగాణ-మద్దూరు



జనగామ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి టికెట్ ఇవ్వాలని మద్దూరు వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్‌లు కోరారు. ఈ సందర్భంగా మండలంలోని లద్నూరు గ్రామంలో జనగాం ఎమ్మెల్యే టికెట్ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి ఇవ్వాలని తెలంగాణ తల్లి విగ్రహానికి వినతి పత్రాన్ని అందించారు. అదేవిధంగా జనగామలో నిర్వహించే ధర్నా కార్యక్రమానికి భారీగా నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ నియోజకవర్గ అభివృద్ధికి ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఎంతో కీలకపాత్ర పోషించారని అలాంటి వ్యక్తికి టికెట్ ఇస్తే ఈ ప్రాంత ప్రజలు భారీ మెజార్టీతో గెలిపిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు నారోజు శ్రీనివాస్, దూల్మిట్ట సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు చొప్పరి వరలక్ష్మి సాగర్, సర్పంచులు జీడి కంటి సుదర్శన్, సుందరగిరి స్రవంతి పర్శరాములు గౌడ్, బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మంద సుమన్, పీఏసీఎస్ డైరెక్టర్లు మేక మల్లేశం, కనకయ్య, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ కాసర్ల కనకరాజు, మాజీ ఎంపిటిసి బూరుగు నర్సింలు, మాజీ సర్పంచ్ అందే భూపతి,వ రాజీ ఉపసర్పంచ్‌లు నీల బాలకృష్ణ, మల్లారపు రాజు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు రూ.15 వేల నగదు పురస్కారాలు

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని లద్నూరు జెడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న ప్రతిభగల విద్యార్థులకు పాశికంటి లక్ష్మమ్మ రాందాస్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.15 వేల రూపాయల నగదు పురస్కారాలను ట్రస్టు చైర్మన్ పాశికంటి వెంకటరమణ ఆధ్వర్యంలో సర్పంచ్ జీడీ కంటి సుదర్శన్, ఎంపిటిసి గుజ్జుక సమ్మయ్యలు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పాశికంటి వెంకటరమణ మాట్లాడుతూ గ్రామంలోని పాఠశాలలో మూడో తరగతి నుంచి పదో తరగతి వరకు ప్రతి తరగతిలో ప్రతిభగల విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన వారికి తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో నగదు పురస్కారాలు అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆరే లక్ష్మి నరసయ్య, ఎస్ఎంసి చైర్మన్ పాకాల జయఇసాక్, ట్రస్టు సభ్యులు కర్రే వీరన్న, ఉపాధ్యాయు లు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు

నవ తెలంగాణ-దౌల్తాబాద్

జర్నలిస్టు (మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు) గొల్లపల్లి నగేష్ తండ్రి గొల్లపల్లి లింగయ్య గుండెపోటుతో బుధవారం తెల్లవారుజామున మరణించిన విషయం తెలిసిందే. బాధిత కుటుంబాన్ని శనివారం కాంగ్రెస్ నేతలు ఆది వేణుగోపాల్, స్వామి, మల్లారెడ్డి, శేరుపల్లి బందారం ఎంపీటీసీ జోడి నవీన్ కుమార్‌తో పాటు పలువురు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు తదితరులు ఉన్నారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ మండలంలోని మీర్జాపూర్ గ్రామంలోని గర్ల్స్ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులకు శనివారం హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్ మహిళల రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియా ప్రభావం, సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్య వివాహాలు, ఫోక్సో చట్టాలు, అపరిచిత వ్యక్తుల పట్ల ఎట్లా ఉండాలనే అంశాల పై వివరించారు. రోడ్డు ప్రమాదాలు, మైనర్ డ్రైవింగ్, సమాజంలో జరుగుతున్న నేరాలు సమాజ రుక్మతలు, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, విద్యా యొక్క ప్రాముఖ్యత, క్రమశిక్షణ కలిగి ఉండాలని తెలిపారు.ఎవరైనా వేధించిన ,రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 డయల్ చేయాలని సూచించారు. సిద్దిపేట షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667343, 9494639498, 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని. సమాచారం అందించిన పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, హుస్నాబాద్ డివిజన్ షీటీమ్ ఏఎస్ఐ మల్లేశం, కానిస్టేబుళ్లు దుద్యానాయక్, మహేష్, మహిళా కానిస్టేబుల్ స్వప్న, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేద్దాం

- రాయపోల్ ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్

నవతెలంగాణ-రాయపోల్



రాయపోల్ మండల అభివృద్ధికి అధికారులు ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా సమన్వయంతో పనిచేయాలని సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ అన్నారు. శనివారం రాయపోల్ మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల పరిధిలోని శాఖల వారీగా అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. గత సమావేశంలో గ్రామాలను సమస్యలు సమావేశం దృష్టికి తీసుకురాగా ఏ ఒక్క సమస్య కూడా పరిష్కారం కావడం లేదని, అలా సమస్యలు పరిష్కారం కానప్పుడు మళ్ళీ సమావేశం నిర్వహించుకోవడం ఎందుకని ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించడం కోసం నిర్వహిస్తున్న సమావేశానికి అధికారులు గైర్హాజరు కావడం సరైంది కాదన్నారు. వడ్డేపల్లి గ్రామ సర్పంచ్ బచ్చు చంద్రశేఖర్, బేగంపేట సర్పంచ్ మద్ద ప్రవీణ్ లు మాట్లాడుతూ వడ్డేపల్లి, బేగంపేట గ్రామాల్లో వాటర్ ట్యాంకు శిథిలావస్థలో ఉన్నాయని అధికారులు వెంటనే స్పందించి వాటిని కూలగొట్టి వాటి స్థానంలో కొత్త వాటర్ ట్యాంకులు నిర్మించాలని అధికారులను కోరారు. అనాజీపూర్ గ్రామ సర్పంచ్ శోభ మాట్లాడుతూ అనాజీపూర్‌లో బీసీ కాలనీలోకి మిషన్ భగీరథ నీళ్ల రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అంకిరెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ వెంకట నరసింహారెడ్డి మాట్లాడుతూ అధికారులు వత్తిడి తేవడంతో గ్రామంలో క్రీడా ప్రాంగణం కోసం ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టామని కానీ అధికారులు ఖర్చుపెట్టిన డబ్బులలో సగం మాత్రమే బిల్లులు చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంకిరెడ్డిపల్లి, మంతూర్ గ్రామాలలో అసంపూర్తిగా ఉన్న గ్రామపంచాయతీ భవనాలను నిర్మాణం పూర్తి చేయాలని సర్పంచులు వెంకట నరసింహారెడ్డి, వెంకటరామిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు పర్వేజ్ సూచించారు. అనంతరం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న దుబ్బాక నూతన రెవిన్యూ డివిజన్‌లో రాయపోల్ మండలాన్ని చేర్చకూడదని, అతి సమీపంలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్న గజ్వేల్ డివిజన్‌లోనే రాయపోల్ మండలాన్ని కొనసాగించాలని సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో మున్నయ్య, తహసిల్దార్ జహీర్ మొయినుద్దీన్, వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, ఏపీఎం దుర్గాప్రసాద్, ఏఈఈ నాగరాజు, ఏవో నాగార్జున, మండల కోఆప్షన్ సభ్యులు పర్వేజ్ హైమాద్, ఐసీడీఎస్ సూపర్వైజర్ దేబొర, ఆయ శాఖల అధికారులు సర్పంచ్లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ఐటిఐ కళాశాలలో మూడో విడత అడ్మిషన్లు కోసం దరఖాస్తులు

నవతెలంగాణ-కొండపాక: ఐటిఐ కళాశాలలో అడ్మిషన్ కావాలనుకునేవారికి మూడో విడత నోటిఫికేషన్ విడుదల అయిందని కుకునూరుపల్లి ఐటిఐ ప్రిన్సిపల్ వెంకటరమణ తెలిపారు. ఈ నెల 19 నుంచి ఆన్ లైన్ లో దరఖాస్తులు ప్రారంభమై 30 వ తేదీతో ముగుస్తుందన్నారు. సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు. మొదటి, రెండో విడత దరఖాస్తు చేసుకున్న వారు వారి లాగిన్ నుంచే ఆప్షన్ ఎంచుకునే అవకాశం ఉందన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకో రానివారు తమ కళాశాలలో సంప్రదిస్తే ఉచితంగా అప్లై చేస్తామని తెలిపారు. కుకునూరుపల్లి కళాశా లలో ఐదు ట్రేడ్‌లలో 140 సీట్లు ఖాళీగా ఉన్నట్టు తెలిపారు.

దళిత బంధు పథకాన్ని పరిశీలించండి

నవతెలంగాణ-జగదేవపూర్



మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన దళితులు శనివారం నాడు సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. గ్రామంలో దళితులకు జరిగిన అన్యాయాన్ని గురించి వివరించారు. నిజమైన లబ్దిదారులకు పథకం అందించకుండ అనర్హులకు ఇచ్చారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికంగా ఎదిగిన వారికి మాత్రమే దళితబందు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పతకాన్ని అబాసుపాలు చేస్తున్నారని తెలిపారు. దళితులకు తెలియకుండానే దళితబందు లబ్దిదారులను నెన్నుకోవడం ఏంటని అడిగాడు. ఇప్పటికైన నిజమైన లబ్దిదారులకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సయ్య మల్లేష్ ,ప్రశాంత్, నాగమణి,సత్తెమ్మ ,భాగ్య, మల్లయ్య, గౌరయ్య, భాస్కర్, సురేందర్, యాదయ్య, బాలరాజు, నర్సయ్య ఉన్నారు.

పేదలకు అండగా ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-మిరు దొడ్డి



పేదలకు అండగా ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి నిల్చారని జెడ్పి కోఆప్షన్ సభ్యులు రహీముద్దీన్ అన్నారు. దుబ్బాక నియోజకవర్గం లో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశం మెరకు మిరుదొడ్డి మండల్ కేంద్రానికి చెందిన మొహమ్మద్ జారిన బేగం భర్త బాబా గత కొద్ది రోజుల కింద గుండెపోటు తో మరణించిన విషయం తెలుసుకొన్నారు. జరీనా బేగం ఆర్థిక ఇబ్బంది పడుతున్నారని తెలవగానే ఆ కుటుంబానికి శనివారం ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో తోగుట కో ఆప్షన్ కలిముద్దీన్ మిరుదొడ్డి కో ఆప్షన్ దుబ్బాక కో ఆప్షన్ ఇస్మాయిల్ రాయపోల్ కో ఆప్షన్ ఫర్వేజ్ అహ్మద్ దౌల్తాబాద్ హైమద్ మున్సిపల్ ఆప్షన్ ఆసిఫ్ పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ చిత్రాన్ని తిలకించిన విద్యార్థులు

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్



మహాత్మా గాంధీ చిత్రాన్ని శనివారం రోజు ఉచితంగా 5236 మంది విద్యార్థులు తిలకించారు. సిద్దిపేట, హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల, గజ్వేల్ పట్టణాలలో 8 థియేటర్లలో గాంధీ చిత్రాన్ని ప్రదర్శించారు. విద్యాశాఖ అధికారులు విద్యార్థులను థియేటర్లకు తీసుకువెళ్లి దగ్గరుండి గాంధీ సినిమా చూపించారు. శుక్రవారం 5161 మంది విద్యార్థులు గాంధీ మూవీని ఉచితంగా వీక్షించారు. జాతిపిత మహాత్మా గాంధీ భారతదేశానికి స్వాతంత్రం తీసుకురావడానికి చేసిన కృషి మరియు ఆయన అనుసరించిన అహింస మార్గాన్ని భావిభారత పౌరులైన పాఠశాల విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉచితంగా గాంధీ మూవీని విద్యార్థుల కోసం ప్రదర్శిస్తుందని జిల్లాలో ఇప్పటివరకు రెండు రోజులలో 10397 మంది విద్యార్థులు ఉచితంగా వీక్షించారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

డయల్ యువర్ డీఎంకు అనూహ్య స్పందన

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



గజ్వేల్ -ప్రజ్ఞాపూర్ డిపో పరిధిలో ప్రయాణికుల ఫిర్యాదులను స్వీకరించేందుకు డయల్ యువర్ డీఎం కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించినట్లు డిపో మేనేజర్ బి.సురేఖ తెలిపారు. శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రయాణికులు ఫోన్లో పలు సమస్యలను స్వీకరించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ గజ్వేల్-రామాయంపేట వెళ్లే బస్సు సర్వీసును వయ లింగారెడ్డిపల్లి కావాలని గ్రామానికి చెందిన కృష్ణ రావు కోరారన్నారు.జే బి స్ - గజ్వేల్ వేళే బస్సు సింగయ్యాపల్లి చౌరస్తా వద్ద ఆపాలని పి. బాబు ఆర్ అండ్ ఆర్ కాలనీ వేములఘాట్ కోరారని పేర్కొన్నారు. ప్రతి రోజు ఉదయం 10 గంటలకు సాయంత్రం 6 గంటల మధ్య గజ్వేల్ -జే బి స్ వేళే బస్సు సర్వీస్ కావాలని ఆర్ ఎన్ ఆర్ కాలనీ ఎర్రవల్లి మీదుగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కాలానికి చెందిన రత్న రెడ్డి సూచించారన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రయాణికుల సందేహాలకు డీఎం సురేఖ స్పందిస్తూ డిపో పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

కల్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-బెజ్జంకి



మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ స్థానిక ప్రజాప్రతినిధులతో శనివారం పంపిణీ చేశారు. అనంతరం గుండారం,బెజ్జంకి క్రాసింగ్,ముత్తన్నపేట గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఎంపీపీ నిర్మల,జెడ్పీటీసీ కవిత,అయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకులను సన్మానించిన బండి

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో గత కొన్ని రోజుల క్రితం జరిగిన ఘర్షణలో 15 రోజులపాటు కరీంనగర్ జైల్ లో ఉండి బెయిల్‌పై వచ్చిన బీజేవైఎం సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్, బీజేవైఎం సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు మఠం మహిపాల్ యాదవ్ లను కరీంనగర్ ఎంపీ బండి సంజీవ్ సన్మానించారు. శనివారం ఢిల్లీ నుంచి కరీంనగర్ వచ్చిన బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ గజ్వేల్ బీజేపీ కార్యకర్తలను కరీంనగర్ పిలిపించుకొని వారితో మధ్యాహ్నం భోజనం చేశారు. అనంతరం ఎంపీ బండి సంజీవ్ మాట్లాడుతూ ధర్మం కోసం కొట్లాడిన వారిని అభినందిస్తూ శాలువాతో సత్కారం చేసి త్వరలో గజ్వేల్ పర్యటనకు వస్తానని చెప్పారు. కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నత్తి శివకుమార్, బీజేవైఎం గజ్వేల్ అసెంబ్లీ కన్వీనర్ మన్నె శేఖర్, బిజెపి నాయకులు మంద వెంకట్ ముదిరాజ్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆర్డీవోకు ఘన సన్మానం



నవతెలంగాణ-ములుగు

గజ్వేల్ ఆర్డీవోగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బన్సీలాల్‌కు ములుగు మండల కాంగ్రెస్ నాయకులు, ఆర్డీఓ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు అన్ని వేళల అందుబాటులో ఉంటు సదా సేవలో ఉంటామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పచ్చిమడ్ల శ్రీనివాస్ గౌడ్, పశ్చిమడ్ల కృష్ణ , గోవర్ధన్ రెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

రైతు కుటుంబాల్లో వెలుగులు నింపిన రైతు బీమా



నవతెలంగాణ-గజ్వేల్

రైతు బీమా పథకం రైతు కుటుంబాల్లో వెలుగులు నింపిందని ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. రైతు కళ్ళల్లో ఆనందం చూసేందుకే సీఎం కృషి చేస్తున్నారన్నారు. ఏదైనా దురదృష్టావశత్తు రైతు చనిపోతే ఆ రైతు కుటుంబానికి రూ.5 లక్షల రైతు బీమా ఇచ్చి ఆదుకుంటున్న ఏకైక పేదల పక్షపాతి సీఎం కేసీఆర్ అని కొనియాడారు. ఈ పథకం పేద రైతు కుటుంబాల్లో భరోసా నింపుతుందన్నారు. రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ చేసిందుకుగాను సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు.

సలాక్ పూర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని సలాక్ పూర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులను సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు వంగ భాస్కర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందని ఆయన తెలిపారు. డిస్టిక్ డెవలప్మెంట్ నిదుల నుంచి సీసీ రోడ్లు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీధర్ గౌడ్, వార్డు సభ్యులు అనిల్, బాల్ రెడ్డి, రాజవ్వ సత్తయ్య, హేమలత ఐలయ్య, అక్రమ్, బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు గూడ రవీందర్ రెడ్డి,రైతుబంధు అధ్యక్షులు ఐలయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, యూత్ ప్రెసిడెంట్ మహేష్, గ్రామస్తులు ప్రభాకర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, పత్తి రవి, ప్రసాద్ పాల్గొన్నారు

అక్బరుపేట భూంపల్లి నూతన తహసీల్దార్ గా మధుసూదన్



నవతెలంగాణ-మిరు దొడ్డి

అక్బరుపేట భూంపల్లి మండల నూతన తహసీల్దార్ మధుసూదన్ శనివారం బాధ్యతలను చేపట్టారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా మెదక్ జిల్లా నుంచి సిద్దిపేట జిల్లాకు బదిలీ అయ్యారు. మెదక్ జిల్లా టేక్మాల్ మండలం నుంచి విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహించిన తహసీల్దార్ వీరేశ్ మిరుదొడ్డి మండలానికి బదిలీ పై వెళ్లారు. తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం అక్బర్పేట సర్పంచ్ ధర్మారం సరూప బుచ్చయ్య నూతనంగా వచ్చిన తాసిల్దారును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు వారి వెంట వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పిడుగు పాటుకు దూడ మృతి



నవతెలంగాణ-నంగునూరు

పిడుగు పాటుకు దూడ మృతి చెందిన సంఘటన నంగునూరు మండలం అంక్షాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. అంక్షాపూర్ సర్పంచ్ పినకేశి శ్రీనివాస్ రెడ్డికి చెందిన దూడను ఎప్పటి లాగానే పశువుల పాకలో కట్టేశాడు. శుక్రవారం రాత్రి పిడుగుపాటుకు దూడ చనిపోవడం జరిగింది.దీని విలువ సుమారు రూ.70 వేల వరకు ఉంటుందని చెప్పారు.

ఎమ్మెల్యేను సన్మానించిన మున్సిపల్ పాలకవర్గం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ.25 కోట్లు మంజూరు చేయడాన్ని హర్షిస్తూ శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సతీష్ కుమార్‌ను మున్సిపల్ పాలకవర్గం ఘనంగా సన్మానించారు. ఇటీవల హుస్నాబాద్ పట్టణ పర్యటనలో మంత్రి కేటీఆర్ ప్రకటించిన రూ.25 కోట్లు మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యే సతీష్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, కౌన్సిలర్లు కొంకటి నలిని దేవి, పేరుక భాగ్యరెడ్డి, గోవిందు రవి, బొల్లి కల్పన, జనగామ రత్నమాల, బొజ్జ హరీష్, వాల సుప్రజా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడబోయిన తిరుపతిరెడ్డి, పట్టణ అధ్యక్షులు యండి అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐలో మూడో విడత అడ్మిషన్లకు ఈనెల 30 వరకు అవకాశం

నవతెలంగాణ-దుబ్బాక: ఐటీఐలో మూడో విడత ప్రవేశం పొందగోరు విద్యార్థులకు ఈనెల 30 వరకు అవకాశముందని దుబ్బాక ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ డి.వెంకటరమణ శనివారం తెలిపారు. దుబ్బాక ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో రెండు ట్రేడ్ లలో కలిపి 26 సీట్లు మిగిలి ఉన్నాయన్నారు. ఇదివరకే మొదటి, రెండు విడతల్లో దరఖాస్తు చేసుకున్నవారు తిరిగి కావలసిన ఆప్షను ను ఎంచుకోవడానికి ఆన్లైన్ లో లాగిన్ కావాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

నవతెలంగాణ-మద్దూరు

184వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో మద్దూరు మండల ఫోటో వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొరిగింజ భాలేష్, ఉపాధ్యక్షుడు దాసు మహేందర్, ఉప సర్పంచ్ ఆరీఫ్, కోశాధికారి దయాకర్, సభ్యులు శ్రీకాంత్, షాదుల్లా, పాకాల కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరిచుకొని జగదేవపూర్ మండల కేంద్రంలో శనివారం మండల



ఫోటో, వీడియోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సీనియర్ ఫోటో గ్రాఫర్ జిల్లా గౌరవ అధ్యక్షుడు సయ్యద్ మునీర్, స్థానిక అధ్యక్షుడు పోయిల్ల రమేష్‌లు కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఫోటో గ్రాఫర్ సయ్యద్ మునీర్ మాట్లాడుతూ



గత స్మృతులను జ్ఞాపకం గా నిలుపుకునే ఒక అద్భుతమైన కానుక ఫోటో అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటో గ్రాఫర్ కలీం, ప్రధాన కార్యదర్శి పోచయ్య, ఉపా అధ్యక్షుడు శేఖర్, కోశాధికారి బీరప్ప, ప్రచార కార్యదర్శి మురళి, సభ్యులు గణేష్, రమేష్, కృష్ణ, సాయి, కనకయ్య, రవి తదితరలు పాల్గొన్నారు.

దేశ భవిష్యత్తు విద్యార్థులపై ఆధారపడి ఉంది

నవతెలంగాణ-వర్గల్

మండలంలోని తునికి ఖల్సా ప్రాథమిక పాఠశాలను శనివారం వరంగల్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర చాలా ముఖ్యమన్నారు. దేశ భవిష్యత్తు విద్యార్థులపైన ఆధారపడి ఉందని వారి భవిష్యత్తుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర ప్రముఖమైనదన్నారు. పాఠశాల ప్రతి పనిలో కూడా విద్యార్థుల తల్లిదండ్రులు, సమాజం యొక్క భాగస్వామ్యం ముఖ్యమైనదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో వినూత్నమైన పద్ధతులలో విద్యాభ్యాసం కొనసాగుతోందన్నారు. ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులు అందరూ పేద విద్యార్థులే కాబట్టి ప్రభుత్వం పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, డ్రెస్సులు అంబలి లాంటి పథకాలను విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తుందన్నారు. కాబట్టి ఈ కార్యక్రమాలను పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్తును రూపొందించుకోవాలన్నారు. ఇలాంటి కార్యక్రమాల్లో



ముఖ్యంగా తల్లిదండ్రుల భాగస్వామ్యం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్ భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, సర్పంచ్ కటికే సంధ్యా జాని. ఎస్ఎంసి చైర్మన్ నర్సింలు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ముగిసిన మద్యం టెండర్లు

నవతెలంగాణ-సిద్దిపేట: ప్రభుత్వం మద్యం దుకాణాలకు 2023-25 సంవత్సరానికి గాను టెండర్లను ఆహ్వానించడంతో జిల్లాలోని 93 మద్యం దుకాణాల కోసం శుక్రవారం చివరి రోజు కావడంతో పెద్ద ఎత్తున మద్యం వ్యాపారులు టెండర్లను వేశారు. చివరి ఒక్క రోజే 2052 టెండర్లు వేశారు. జిల్లా వ్యాప్తంగా 93 మద్యం దుకాణాలకుగాను 4166 టెండర్లు పడ్డాయి. దీంతో ప్రభుత్వానికి టెండర్ల ఫీజు కింద జిల్లా నుంచి రూ 83.32 కోట్ల ఆదాయం చేకూరింది. జిల్లా వ్యాప్తంగా 93 మద్యం దుకాణాలను నడుపుకోవడం కోసం ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ దుకాణాలలో గౌడ కులస్తులకు, ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం రిజర్వేషన్లను కూడా ప్రకటించడంతో, జిల్లాలో 16 గౌడ కులస్తులకు, 9 ఎస్సీలకు మద్యం దుకాణాలు కేటాయించబడ్డాయి. జిల్లాలోని 93 మద్యం దుకాణాల కు శుక్రవారంతో టెండర్లు ముగిసా యి. ఈ నెల 21న పట్టణంలోని విపంచిలో మద్యం దుకాణాలకు జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారుల సమక్షంలో లాటరీ పద్ధతిలో దుకాణాలు ఎవరికి దక్కాయో ఎంపిక చేయనున్నారు. జిల్లా నుంచి సుమారు 50 కోట్లు టెండర్ల ద్వారా రావాలని ఆలోచన చేసిన అధికారులకు, ప్రభుత్వానికి అంతకంటే ఎక్కువగానే ఆదాయం వచ్చింది. కానీ కొన్ని మద్యం దుకాణాలను గౌడ, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ల కేటాయించడంపై హైకోర్టులో కొంతమంది పిటిషన్లు దాఖలు చేశారు. 21న లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక జరుగుతోందా లేదా వేచి చూడాలి మరి..

అన్ని రంగాల్లో గజ్వేల్ అభివృద్ధి

- ఎఫ్‌డీసీ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధి అన్ని రంగాల్లో ముందుకు వెళుతుందని తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ సీఎం మినీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తూప్రాన్ మండలం యావపూర్ కు చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎమ్మెల్యేగా ఉండటంతో గజ్వేల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మండలంలోని యావపూర్ గ్రామంలో సర్పంచుల పోరం అధ్యక్షుడు భగవాన్ రెడ్డి, ఎంపిటిసి సంతోష్ రెడ్డి, చంద్రశేఖర్, నరసింహులు, హనుమంతు పాల్గొన్నారు.

రూ.10 కోట్లు మంజూరుపై హర్షం

నవతెలంగాణ -దుబ్బాక

దుబ్బాక మున్సిపాలిటీ అభివృద్ధి కోసం మరో రూ.10 కోట్లు కేటాయించడంపై 11వ వార్డు కౌన్సిలర్ నందాల శ్రీజ శ్రీకాంత్ హర్షం వ్యక్తం చేశారు. దుబ్బాకలో మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, కౌన్సిలర్లతో కలిసి ఆమె మాట్లాడారు.దుబ్బాక మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు గత ఆర్నెల్ల కిందట మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక సహకారంతో రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కే.టీ. రామారావుని కలవడం జరిగిందన్నారు. మంత్రి కేటీఆర్‌ని అడిగిన వెంటనే రూ.20 కోట్లు మంజూరు చేశారని, ఆ నిధులతో మున్సిపాలిటీ పరిధిలో సిసి రోడ్లు,మురికి కాలువలు, స్మశానవాటికలు, బీటీ రోడ్లు వంటి ఎన్నో అభివృద్ధి పనులు చేసుకోవడం జరిగిందన్నారు. నేడు మంజూరైన రూ.10 కోట్లు కూడా ఎంపీ ప్రభాకర్ రెడ్డి చొరవతోనే సాధ్యమైందన్నారు. ఎమ్మెల్యే రఘునందన్ రావు తాను అసెంబ్లీలో ప్రస్తావిస్తేనే ఆ నిధులు మంజూరైనట్లు



చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. మ్యాజిక్కులు, జిమ్మిక్కులు చేయడం ఇక్కడి ఎమ్మెల్యే కే సాధ్యమని విమర్శించారు. దుబ్బాక అభివృద్ధి కోసం కృతనిశ్చయంతో పనిచేయడమే ఎంపీ ప్రభాకర్ రెడ్డికి తెలుసన్నారు. రూ.10 కోట్లు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కౌన్సిలర్లు దుబ్బాక బాలకృష్ణ గౌడ్, బత్తుల స్వామి, దివిటి కనకయ్య, ఆస యాదగిరి,దేవుని లలిత చంద్రయ్య, బిఆర్ఎస్ నాయకులు గోనెపల్లి సంజీవరెడ్డి, మూర్తి శ్రీనివాస్ రెడ్డి, పల్లె రామస్వామి గౌడ్, పలువురున్నారు.

తహసీల్దార్‌ను సన్మానించిన నాయకులు



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలానికి నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రవణ్ కుమార్‌కు ఉపసర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడు బింగి మల్లేష్ వార్డ్ సభ్యులు కొంపల్లి మహేష్ శాలువాతో ఘనంగా సన్మానించారు. అంతరం మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

కత్తి హెూరు.. చెరుకు బేజారు

నవతెలంగాణ-దుబ్బాక

టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యురాలు, అధికార ప్రతినిధి కత్తి కార్తీకగౌడ్ తనదైన శైలిలో జోరు పెంచారు. కొంతకాలంగా దుబ్బాకలో పాగా వేసిన ఆమె నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఆత్మీయ పలకరింపులు, పరామర్శలు, ఆర్థిక సాయం చేస్తూ నిత్యం ప్రజల్లో ఉంటున్నారు. తన సొంత ఖర్చులతో 'ఇంద్రమ్మ తోబుట్టు' అన్న కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో జన్మించిన (నిరుపేద కుటుంబంలో తొలి సంతానంలో జన్మించిన) ఆడపిల్లలకు 'రూ.5 వేల పోస్టల్ ఫిక్స్ డిపాజిట్ బాండ్'ను అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. దీంతో ప్రజల్లో ఆదరణ పెరిగింది. క్రమక్రమంగా నియోజకవర్గంలో ఆమె తన బలం పెంచుకుంటున్నారు. ఆగస్టు 15న సుమారు 1000 మంది మహిళలతో కలిసి నియోజకవర్గ కేంద్రమైన దుబ్బాకలో జాతీయ జెండాలు చేతబూని దుబ్బాక పట్టణ వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ దెబ్బతో కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి వర్గం, ఆయన అనుచరులు బేజారయ్యారు. స్థానికురాలు





కాదు.. అంతకుముందు రాజకీయ అనుభవం లేదు.. ఓ మహిళ ఇంతలా తనను ఎదుర్కోవడం ఏంటా అని చెరుకు శ్రీనివాస్ రెడ్డి కంగుతిన్నట్లు పలువురు కాంగ్రెస్ శ్రేణులు చర్చించుకుంటున్నారు.

నిబంధనలు పాటించని సినిమా థియేటర్లపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రేక్షకులకు సౌకర్యాలు కల్పించకుండా వ్యవహరిస్తున్న సినిమా థియేటర్ల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజు నాయక్ డిమాండ్ చేశారు. శనివారం హుస్నాబాద్ లోని వెంకటేశ్వర కళామందిర్ సినిమా థియేటర్లను రాజు నాయక్ రమేష్ తిరుపతి కలిసి థియేటర్లను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సినిమా థియేటర్ ల యాజమాన్యాలు ప్రేక్షకుల దగ్గర అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసి కూర్చోడానికి కుర్చీలు బాత్రూంలో సరైన సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. అధికారులు థియేటర్ల పై తనిఖీలు నిర్వహించకపోవడంతో థియేటర్ యాజమాన్యాలు ఇష్టానుసారంగా నడిపిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సెన్సార్ బోర్డ్ అధికారులు జిల్లా కలెక్టర్ ఆర్డీవో ఉన్నత స్థాయి అధికారులు తక్షణమే స్పందించి తనిఖీలు నిర్వహించి ప్రేక్షకులకు సౌకర్యాలు కల్పించాలని కోరారు. లేనిపక్షంలో సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

పాఠశాలకు ఇంటరాక్టివ్ పానెల్ బోర్డు అందజేత



నవ తెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండలం అంగడి కిష్టాపూర్ పాఠశాలకు ఎడ్యుకేట్ అండ్ ఎన్ రిచ్మెంట్ ఫౌండేషన్ చైర్మన్ ప్రతిక్ శీల ఫౌండేషన్ సభ్యులు గార్లపాటి మధుసూదన్ సౌజన్యంతో ఫౌండేషన్ సభ్యులు మధుసూదన్ శనివారం సర్పంచ్ దుద్దెడ లక్ష్మి రాములు గౌడ్ తో పానెల్ బోర్డును శనివారం అందజేసి ప్రారంభించారు. విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మీ రాములు గౌడ్ మాట్లాడుతూ రూ.4 లక్షలతో పాఠశాల అభివృద్ధికి సహకరించిన ఎడ్యుకేట్ అండ్ ఎంర్రిచ్మెంట్ ఫౌండేషన్ సభ్యులు గార్లపాటి మధుసూదనకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎడ్యుకేట్ అండ్ ఎంర్రీచ్మెంట్ గార్లపాటి మధుసూదన్‌ను సర్పంచ్ లక్ష్మీరాములుగౌడ్ సత్కరించారు. కార్యక్రమంలో యువజన సంఘాల సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను నడిపించాలి



నవతెలంగాణ-చేర్యాల

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను నడిపించాలని సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి ఈ.శ్రీనివాస్‌రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. విద్యాశాఖ ఉత్తర్వుల మేరకు ప్రతి నెలా 3వ శనివారం ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయ, తల్లిదండ్రుల సమావేశం నిర్వహించాలనే ఆదేశాల మేరకు శనివారం చేర్యాల మండలం కడవేరుగులోని మండల ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతుల గూర్చి వివరించారు. అనంతరం అదే గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన సమావేశంలో పాల్గొని 10వ తరగతి విద్యార్థులకు గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా 100 శాతం ఉత్తీర్ణత, 10 జీపీఏ సాధించాలని సూచించారు. మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు.మండల కేంద్రంలోని వీరభద్ర సినిమా టాకీసులో గాంధీ సినిమా విద్యార్థులకు ఫ్రీగా చూపించడాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారి మొగుళ్ళ నర్సింహారెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బి. నరేందర్, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కె.ఉమారాణి, రెండు పాఠశాలల ఎస్ఎం సి చైర్మన్లు, ఉపాధ్యాయులు,సీఆర్పీ లు ఎం.రవీందర్, జె.కనకరాజు,ఎస్. రజని పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

నవ తెలంగాణ - సిద్దిపేట

సెప్టెంబర్ తొమ్మిదిన జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, లీగల్ సర్వీస్ అథారిటీ జిల్లా చైర్మన్ డా.టి.రఘురాం తెలిపారు. డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ పురస్కరించుకొని సిద్దిపేట కోర్ట్ భవనములో కోఆర్డినేషన్ మీటింగ్ పోలీస్ అధికారులు, న్యాయవాదులు, ఇన్సూరెన్స్ కంపెనీ ఫౌండింగ్ న్యాయవాదులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇటీవల ఎం వి ఆక్ట్ లో జరిగిన అమెండ్మెంట్ గురించి కూడా సూచించారు. సమావేశంలో జిల్లా ప్రధమ అడిషనల్ సెషన్స్ జడ్జి భవాని, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి మిలింద కంబెల్, పోలీస్ కమిషనర్ శ్వేత, న్యాయవాదులు బాలయ్య, శ్రీకర్ రెడ్డి, సాయిబాబా, రాజేశ్వరరావు, రవీందర్, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతులపై బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యం తగదు

నవ తెలంగాణ-దౌల్తాబాద్


బ్యాంకు అధికారులు రైతులపై నిర్లక్ష్యం చేయరాదని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు అన్నారు. శనివారం మండల కేంద్రమైన దౌల్తాబాద్ లోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంకు వద్ద రైతులు బార్లు తీరిన విషయం తెలుసుకొని బ్యాంక్ అధికారులతో మాట్లాడారు. ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిన విషయం తెలిసిందే. బ్యాంకు అధికారులు రైతులపై దయదలంచి గ్రామపంచాయతీ ఆవరణలో రుణమాఫీ అయిన పత్రాలను ఏ ఊరిలో ఆ ఊరి అన్నదాతలకు అందజేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

కొత్త పుస్తకం 'స్టాప్ టాలరెన్స్'

సహనం, చీకటి కోణం, వ్యక్తిగత వృద్ధిపై అన్వేషణ

నవ తెలంగాణ- గజ్వేల్

రచయిత మణికంఠ బెల్డే తన తొలి పుస్తకంలో అధిక సహనం ప్రతికూల ప్రభావాల సమగ్ర అన్వేషణను అందించారు. ఆలోచింపజేసే కొత్త విడుదలలో, రచయిత మణికంఠ బెల్డే సహనం, దాని అనూహ్య పర్యవసానాలపై కళ్లు తెరిచే దృక్పథాన్ని పాఠకులకు అందించారు. "స్టాప్ టాలరెన్స్" అనేది వ్యక్తిగత ఎదుగుదలపై చూపే హానికరమైన ప్రభావాన్ని లోతుగా పరిశోధించడం ద్వారా సహనం ఎల్లప్పుడూ ప్రయోజనకరంగా ఉంటుందని విస్తృతంగా ఉన్న నమ్మకాన్ని సవాలు చేస్తుంది. ఉద్వేగభరితమైన కథనాలు అంతర్దృష్టితో కూడిన విశ్లేషణతో, ఈ పుస్తకం పాఠకులను సహనం పట్ల వారి స్వంత వైఖరిని ప్రశ్నించేలా చేస్తుంది. బెల్డే యొక్క "స్టాప్ టాలరెన్స్" ఒక పరివర్తన ప్రయాణంలో పాఠకులను ఆహ్వానిస్తుంది. ఇది సానుభూతి సదుద్దేశంతో ఎంత తరచుగా వ్యక్తిగత అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుందో అన్వేషిస్తుంది. గ్రిప్పింగ్ ఉపాఖ్యానాలు , సాపేక్ష కథల ద్వారా, బెల్డే మితిమీరిన సహనం చీకటి అండర్‌బెల్లీని వెలికితీస్తుంది, చివరికి పాఠకులను దీర్ఘకాలంగా ఉన్న నమ్మకాలను తిరిగి అంచనా వేయమని వ్యక్తిగత సాధికారతను స్వీకరించమని కోరింది. దాని ప్రధాన భాగంలో, "స్టాప్ టాలరెన్స్" అంగీకారం నిష్క్రియాత్మక చక్రాలలో చిక్కుకున్న వ్యక్తులకు మేల్కొలుపు కాల్‌గా పనిచేస్తుంది. నిజమైన వ్యక్తిగత ఎదుగుదలకు వ్యక్తులు సామాజిక నిబంధనలను సవాలు చేయడం మరియు అసౌకర్యాన్ని ధీటుగా ఎదుర్కోవడం అవసరమని బెల్డే ఉద్రేకంతో వాదించారు. నిజ-జీవిత అనుభవాలను హైలైట్ చేయడం ద్వారా, విభేదాలను స్వీకరించడం చర్య తీసుకోవడం నిజమైన పురోగతికి అవసరమైన దశలు అని అతను ప్రదర్శించాడు. ఒక ముఖ్యంగా పదునైన అధ్యాయం బెల్డే తన నిర్మాణ సంవత్సరాల్లో అధిక సహనంతో చేసిన పోరాటాన్ని వివరిస్తుంది. అంగీకారం కోసం అతని నిరంతర కోరిక సరిహద్దులను నొక్కిచెప్పే అతని అవసరాల కోసం వాదించే అతని సామర్థ్యాన్ని ఎలా అణిచివేసిందో అతను వెల్లడించాడు. ఈ లోతైన వ్యక్తిగత కథనం స్వీయ-సంరక్షణ కోసం పరిమితులను నిర్ణయించడం ప్రాముఖ్యతను నొక్కిచెప్పేటప్పుడు ఇలాంటి కష్టాలను అనుభవించిన పాఠకులతో ప్రతిధ్వనిస్తుంది. "స్టాప్ టాలరెన్స్" భావోద్వేగ పథం మనమందరం ఎదుర్కొనే భాగస్వామ్య అనుభవాలను నొక్కడం ద్వారా ప్రతి పాఠకుడిని నిమగ్నం చేస్తుంది. బెల్డే జనాదరణ పొందిన నమ్మకాలకు గుడ్డిగా కట్టుబడి ఉండటానికి వ్యతిరేకంగా ఒక ఒప్పించే వాదనను రూపొందించడానికి సాక్ష్యం-ఆధారిత పరిశోధనతో గ్రిప్పింగ్ స్టోరీ టెల్లింగ్‌ను సజావుగా మిళితం చేశాడు. సహనం ఎల్లప్పుడూ సద్గుణమైనది అనే భావనను పునఃపరిశీలించమని అతను పాఠకులను సవాలు చేస్తాడు వారి స్వంత మార్గాలను రూపొందించడంలో బలాన్ని కనుగొనేలా వారిని ప్రోత్సహిస్తారు. "స్టాప్ టాలరెన్స్" అనేది వ్యక్తిగత ఎదుగుదల మరియు సాధికారతను కోరుకునే ఎవరైనా తప్పనిసరిగా చదవాలి. బెల్డే శక్తివంతమైన సందేశం వ్యక్తులు అసౌకర్య పరిస్థితులను ఎదుర్కొనేందుకు, స్వీయ-పరిమిత విశ్వాసాల నుండి విముక్తి పొందేందుకు తమను తాము ధైర్యంగా చెప్పుకోవడానికి ప్రేరేపిస్తుంది. తన వ్యక్తిగత అంతర్దృష్టులు నిపుణుల విశ్లేషణ రెండింటినీ పంచుకోవడం ద్వారా, బెల్డే ఒక లోతైన భావోద్వేగ స్థాయిలో పాఠకులకు చేరువయ్యాడు, శాశ్వత ప్రభావాన్ని వదిలివేసే లోతైన కనెక్షన్‌లను సృష్టిస్తారు. "స్టాప్ టాలరెన్స్" రచయిత మణికంఠ బెల్డే గురించి మరింత సమాచారం కోసం, దయచేసి %ళి%రచయిత వెబ్‌సైట్%రి% సందర్శించండి. పుస్తకం ఇప్పుడు %ళి%ప్రధాన పుస్తక రిటైలర్లు లేదా నిర్దిష్ట వెబ్‌సైట్%రి%లో కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉంది.



మణికంఠ బెల్డే గురించి



మణికంఠ బెల్డే ఒక ప్రభావవంతమైన రచయిత, వక్త, సామాజిక సమావేశాలను సవాలు చేసే సామర్థ్యానికి ప్రసిద్ధి. వ్యక్తిగత అనుభవాల నుండి గీయడం, అతను వ్యక్తిగత పెరుగుదల, సాధికారత సాంస్కృతిక సమస్యలపై ప్రత్యేకమైన దృక్కోణాలను అందిస్తాడు. తన రచన, కోచింగ్ సెషన్‌లు మాట్లాడే నిశ్చితార్థాల ద్వారా, బెల్డే వ్యక్తులు ప్రామాణికతను స్వీకరించడానికి మరియు వారి స్వంత నిబంధనలపై జీవితాన్ని గడపడానికి ప్రేరేపించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి



నవతెలంగాణ-అక్కన్నపేట

కాంగ్రెస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి అన్నారు. శనివారం అక్కన్నపేట మండలంలోని కేశ నాయక్ తండా గ్రామపంచాయతీ పరిధిలో ఇంటింటికి ప్రవీణ్ అన్న గడపగడపకు కాంగ్రెస్ పార్టీ నినాదంతో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా ప్రజలందరికీ పూర్తిస్థాయిలో సంక్షేమ ఫలాలు అందించడం జరిగిందని పేర్కొన్నారు. నేడు బీఆర్ఎస్ కార్యకర్తలకే ప్రభుత్వ పథకాలు అనే కొత్త నినాదాన్ని తెరపైకి తెచ్చి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందని మండిపడ్డారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని ఎన్నికల తర్వాత ప్రజలంద రికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని జ్ఞానం లేకపోవడం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి అన్నారు. 9 ఏళ్ల పాలనలో పేద ప్రజలకు కనీసం ఇండ్లు నిర్మించలేని దుస్థితిలో తెలంగాణ సర్కార్ ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించి ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వందలాది మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల పార్టీ అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, అక్కన్నపేట సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, హుస్నాబాద్ సింగిల్ విండో అధ్యక్షులు బొలిశెట్టి శివయ్య, మేక రమేష్, ముకుంద రెడ్డి, మహేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మల్లారెడ్డి, రాజిరెడ్డి, సారయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు లావుడియా రవి, గుగులోత్ తిరుపతి, భూక్య మోహన్, లింగం, ప్రేమ్ కుమార్, సుమన్, శ్రీకాంత్, మహేందర్ పాల్గొన్నారు.

పార్టీ కోసం పని చేస్తున్న నాకు టికెట్ ఇవ్వండి



నవ తెలంగాణ - సిద్దిపేట

కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు ప్రతి కార్యక్రమంలో పాల్గొని, ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తున్నట్లు టీపీసీసీ సభ్యుడు దరిపల్లి చంద్రం అన్నారు. పార్టీ కోసం పని చేస్తున్న తనకి సిద్దిపేట నుండి పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని కోరుతూ తన అనుచరులతో కలిసి ఆయన హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో శనివారం దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై నిరసనలు, రాస్తారోకో, దిష్టి బొమ్మల దహనం చేశానని అన్నారు. పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా తనపై ఎన్నో అక్రమ కేసులు పోలీసులు చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు నియోజకవర్గంలో ఉన్న కాంగ్రెస్ నాయకులను , కార్యకర్తలను, అభిమానులను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నానని, ఏదైనా వారికి అవసరం వస్తే అండగా ఉంటున్నట్లు తెలిపారు. గతంలో టికెట్ ఆశించినప్పటికీ తనకు రాలేదని , ఈ ఎన్నికల్లో కచ్చితంగా తనకు టికెట్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఇమామ్, మండల అధ్యక్షులు తొప్పెట శంకర్, బిక్షపతి, బర్మా రామచంద్రమ్, మిట్టపల్లి గణేష్, రాములు, అనీల్, నవీన్, మధు, అశోక్, కనకయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ బండ ప్రకాష్‌ను కలిసిన ముదిరాజ్ నాయకులు



నవ తెలంగాణ కొమురవెల్లి

ఎమ్మెల్సీ బండ ప్రకాష్‌ను కొమురవెల్లి మండల ముదిరాజ్ నాయకులు మచ్చ పారిశ్మిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ తేలు ఇస్తారి ఆధ్వర్యంలో శనివారం కలిశారు. మండలంలోని అన్ని గ్రామాలకు ముదిరాజ్ సొసైటీ భవనాల మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశా మన్నారు. ముదిరాజుల అభివృద్ధికి ఎమ్మెల్సీ సహకరిస్తానని హామీ ఇచ్చినట్టు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఏళ్ల ప్రవీణ్, బచ్చలి శ్రీశైలం, పుట్ట కనకయ్య, ఈగ కనకరాజు, డైరెక్టర్ బంగారి రమేష్, తదితరులు పాల్గొన్నారు

దుబ్బాకలో జిల్లా జడ్జి పర్యటన



నవ తెలంగాణ -దుబ్బాక

నూతన కోర్టు భవన నిర్మాణం కోసం దుబ్బాకలో అనువైన స్థలాన్ని ప్రిన్సిపల్ డిస్టిక్ అండ్ సెషన్ జడ్జి టి.రఘురాం, ఫస్ట్ అడిషనల్ జిల్లా అండ్ సెషన్ జడ్జి భవాని శనివారం పరిశీలించారు. దుబ్బాక లోని తహసీల్దార్ కార్యాలయం, పాత ప్రభుత్వ ఆసుపత్రి స్థలాన్ని పరిశీలించారు. నివేదికను హైకోర్టుకు పంపించడం జరుగుతుందని కోర్టు సిబ్బంది తెలిపారు. సీనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి,తహసిల్దార్ జయంత్, పలువురున్నారు.

గద్దర్ సంస్మరణ సభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ రాయపోల్

ఈ నెల 20న గజ్వేల్‌లో దళిత బహుజన సంఘాలు,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజాయుద్ధనౌక గద్దర సంస్మరణ సభను విజయవంతం చేయాలని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. శనివారం రాయపోల్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాయుద్ధనౌక గద్దర సంస్మరణ సభ గజ్వేల్‌లో దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 20 ఆదివారం స్థానిక టిపిటిప్ భవన్ లో ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. పాటకి ప్రాణం పోసి ప్రపంచ దేశాలకు పాటను పరిచయం చేసిన పాటల ఊటచెరువు ప్రజాయుద్ధనౌక గదరన్న సంస్మరణ సభను దళిత,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అందరం కలిసి నిర్వహించుకుందాం గద్దర్ ను స్మరించుకుందాం. దళిత సంఘాల నాయకులు,ప్రజా సంఘాల నాయకులు,విద్యార్థి,ఉద్యోగ సంఘాల నాయకులు,కార్మిక,కర్షక,ఉపాధి కూలీలు ప్రగతిశీల శక్తులు అందరం కలుద్దాం గద్దరన్నను యాజ్జేసుకుందాం రండి కదలిరండని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో బామ్ సేఫ్ జాతీయ కమిటీ సభ్యులు సురేందర్ సింగ్, డాక్టర్ కుమార్, డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, ప్రశాంత్, జోసెఫ్, రాములు నరసయ్య పాల్గొన్నారు.



నీలం మధుకు బీఆర్ఎస్ టికెట్ ఇవ్వాలి

నవతెలంగాణ-జోగిపేట

పటాన్చెరు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ నీలం మధు ముదిరాజ్‌కు ఇవ్వాలని కోరుతూ ఎన్ఎంఆర్ యువసేన ఆధ్వం ్యంలో శనివారం పాదయాత్ర చేపట్టారు. జోగిపేటలోని పబ్బతి హనుమాన్ దేవాలయంలో ఎన్ఎంఆర్ యువసేన నాయకులు, జోగిపేట 12వ వార్డు కౌన్సిలర్ కోరబోయిన నాగరాజులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రధాన రహదారి గుండా పాదయాత్ర చేపట్టారు. స్థానిక అంబేద్కర్ విగ్ర హానికి పూలమాలలు వేసిన అనంతరం కౌన్సిలర్ నాగరాజు పాదయాత్రను ప్రారంభించారు. అన్నా సాగర్, చింతకుంట గ్రామాల మీదుగా చాముం డేశ్వరి దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నీలం మధు ముదిరాజ్‌కు టికెట్ కేటాయించేలా ఆశీర ్వదించాలని అమ్మవారిని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంఆర్ యువసేన నాయకులు కృష్ణ గౌడ్, ఆంజనేయులు, మహేష్, శ్రీనివాస్, రాకేష్, బన్నీ, నాని, విజయ్, సతీష్, కిషన్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

రెండో గ్రేడ్ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

రెండో గ్రేడ్ ఏఎన్ఎంల సమస్యలను వెంటనే పరిష్క రించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బోయిని ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంగారెడ్డి కలెక్టరేట్ వద్ద రెండో ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నాలుగో రోజు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏఎన్ఎంల సమస్యలపై ప్రభుత్వం మొండివైఖరిగా వ్యవహరించడం సరికాదన్నారు. పదహారేళ్లుగా పనిచేస్తున్న పర్మినెంట్ చేయడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఏఎన్ఎంలు నాలుగు రోజులుగా నిరసనలకు దిగినా.. రాష్ట్ర ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ఆయన ప్రశ్నించారు. మెడికల్ డిపార్ట్మెంట్లో పని చేస్తున్న వారిని నోటితో పొగిడి.. నొసలతో వెక్కిరించిన విధంగా ఉందన్నారు. వారి సర్వీసును గుర్తించి పరీక్షలతో సంబంధం లేకుండా వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు. కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎంలు చంద్ర కళ, జ్యోతి, శ్యామల, మంజులత, సంపూర్ణ, పుణ్యమ్మ, మీన, వెంకట లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో రూ.10,000 సాయం

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం



బొల్లారం మున్సిపాల్టీలోని పాత బస్తీకి చెందిన చాకలి శ్రీను మెదడులో రక్తం గడ్డ కట్టి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. వైద్య చికిత్స ఖర్చుల కోసం డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నాడు. ఈ విషయం ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తెలుసుకుని.. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన మధుకి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞ తలు తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని వైయస్సార్ కాలనీకి చెందిన కిరణ్, పవిత్ర నూతన దంపతులకు నీలం మధు ముదిరాజ్ ఎన్ఎంఆర్ మహిళా సభ్యులు ద్వారా రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు.

'నాకు ఇచ్చిన హామీని మరిచినందుకే పార్టీకి రాజీనామా'

నవతెలంగాణ-జహీరాబాద్

'ఎంపీ, ఎమ్మెల్యే ఇంటికొచ్చి మరీ నాకిచ్చిన హామీని నిలబెట్టుకోకపోవడంతోనే మనస్తాపానికి గురై పార్టీకి రాజీనామా చేస్తున్నా' అని బీఆర్ఎస్ జిల్లా నాయకులు అనంత నవీన్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. గత తొమ్మిదేండ్లుగా కష్టపడి పనిచేస్తూ.. బీఆర్ఎస్‌లో కీలక పాత్ర వహించానన్నారు. 2014 ఎన్నికలో ఎమ్మెల్యే గెలుపు కోసం కష్టపడి పని చేశామని.. అయితే వ్యక్తిగత సమస్యలతో మాణిక్ రావు 800 ఓట్లతో ఓడిపోవడం జరిగిందన్నారు. అప్పటి నుండి బీఆర్ఎస్‌లో చురుగ్గా పని చేశానన్నారు. మహమ్మద్ ఫరీదోతిన్‌కు ఎమ్మెల్సీ పదవి వచ్చిన తర్వాత తనకూ పదవి వస్తుందని ఎదురు చూసినా నిరాశే మిగిలిందన్నారు. 2018 సాధారణ ఎన్నికల్లో మంత్రి హరీశ్‌రావు, ఎంపీ, ప్రస్తుత ఎమ్మెల్యే , డీసీఎంఎస్ చైర్మెన్‌లు స్వయంగా తన ఇంటికి వచ్చి మార్కెట్ చైర్మెన్ పదవి ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. ఐదేండ్లు గడిచినా ఎమ్మెల్యే, మార్కెట్ చైర్మెన్ పదవి ఇవ్వకుండా ఆపేశారు. మంత్రి హరీశ్‌రావు, ఎంపీ బీబీ పాటిల్‌లను కలిసి తనకు ఇస్తానన్న మార్కెట్ చైర్మెన్ పదవి గురించి అడిగినప్పటికీ.. పెండింగ్‌లోనే పెట్టారు. కొత్త వాళ్లకు పదవులు వచ్చాయి కానీ కష్టపడినా వాళ్లకు పార్టీలో పదవి రావడం కరువైందన్నారు.

గిరిజన మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

స్వాతంత్ర్య దినోత్సవం రోజున బస్ కోసం ఎల్బీనగర్ చౌరస్తాలో నిలబడి ఉన్న గిరిజన మహిళ వడిత్యా లక్ష్మిని పోలీసులు ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించి.. రాత్రంతా చిత్రహింసలు పెట్టి థర్డ్ డిగ్రీ ప్రయోగించి హింసించడాన్ని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) తీవ్రంగా ఖండిస్తున్నదని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ అన్నారు. తక్షణమే ఆ పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని కేవీపీఎస్ జిల్లా కార్యాలయంలో శనివారం జరిగిన కార్యకర్తల సమావేశంలో అతిమేల మానిక్ మాట్లాడుతూ.. గిరిజన మహిళపై విచక్షణ రహితంగా థర్డ్ డిగ్రీ ప్రయోగించి దాడి చేయడం అమానుషమన్నారు. రాత్రంతా స్టేషన్‌లోనే ఉంచి ఆమె వద్ద ఉన్న డబ్బులు, సొమ్మును గుంజుకొని ఆమెపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి విపరీతంగా కొట్టారన్నారన్నారు. తన కూతురు పెళ్లి ఉందని పెండ్లి పత్రిక చూపించినా వినకుండా హింసించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్రెండ్లీ పోలీసు అని చెబుతున్న పోలీసులు ఓ గిరిజన మహిళను రాత్రంతా పోలీసు స్టేషన్‌లో ఏ చట్టం ప్రకారం ఉంచారని ప్రశ్నించారు. బాధ్యులైన ఇద్దరు పోలీసులను ఉద్యోగం నుంచి తొలగించాలని, వాళ్లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలనీ డిమాండ్ చేశారు. అదే విధంగా బాధితురాలికి రూ.50 లక్షలు ఎక్స్ గ్రేషియో చెల్లించాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకో వాలన్నారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి.అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరు శివ కుమార్, సుభాష్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్, జిల్లా కమిటీ సభ్యులు దాస్, దత్తు, నాయకులు శ్రీకాంత్, రజనీ కాంత్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

సెప్టెంబర్ 8 నుండి 10వ తేదీ వరకు సంగారెడ్డిలో జరిగే భారతి విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘం చైర్మన్ సాలోమన్ రెడ్డి అన్నారు. శనివారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాల పోస్టర్‌ను సాలోమన్‌రెడ్డి చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ఎస్ఎఫ్ఐ అనునిత్యం కృషి చేస్తున్నదన్నారు. ఈ ప్లీనరీ సమావేశాలకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతినిధులు మేధావులు విచ్చేస్తున్న వారందరికీ స్వాగతం పలుకుతూ ఆతిథ్యం ఇద్దామని పిలుపునిచ్చారు. ఈ సమావేశాలు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరగడం మొట్టమొదటిసారి కాబట్టి విద్యారంగ శ్రేయో భిలాషులు మేధావులు విద్యావేత్తలు అందరూ సహకరించి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి మాట్లాడుతూ.. విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలపై భవిష్యత్ కార్యచరణ రూపొందిం చడం కోసం సంగారెడ్డిలో ఈ సమావేశాలు జరుగుతున్నా యన్నారు. ఈ ప్లీనరీ



సమావేశాల జయప్రదానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. రాష్ట్రంలో విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ రాక ఇబ్బంది పడుతున్నారని.. కావున పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల విడుదల చేయాలన్నారు. అలాగే అద్దె భవనంలో కొనసాగుతున్న గురుకులాలకు సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, పెండింగ్‌లో ఉన్న హాస్టల్‌ల మేస్ కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహే ష్ రమేష్, నాయకులు రజినీకాంత్, రవి పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే సేవా దృక్పథం అలవర్చుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

విద్యార్థి దశ నుంచే సేవా దృక్పథం అలవర్చుకోవాలని లయన్స్ డిస్ట్రిక్ట్ 320డి లియో క్లబ్స్ కోఆర్డినేటర్ లయన్ ఫణిందర్, లయన్ డిస్ట్రిక్ట్ చైర్మెన్ మర్రి ప్రవీణ్ అన్నారు.ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో లయన్స్ క్లబ్ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చదువుతోపాటు, విద్యార్థి దశలోనే సమాజసేవ కార్యక్రమాల్లో కూడా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో సంగారెడ్డి నియోజ కవర్గంలో మూడు లియో క్లబ్‌లను లయన్స్ క్లబ్ ఆఫ్ సంగారెడ్డి ఆదర్శ ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లయన్ నాయికోటి రామప్ప కోఆర్డినేటర్‌గా, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల సంగారెడ్డిలో లయన్ అనంతరావ్ కులకర్ణి కోఆర్డినేటర్‌గా, ప్రభుత్వ డిగ్రీ కళాశాల సదాశివపేటలో లయన్ పిల్లిగుండ్ల రాములుగౌడ్ కోఆర్డినేటర్‌గా ఉంటారన్నారు. కళాశాలలో లియో క్లబ్ ప్రారంభానికి, లయన్ క్లబ్ సభ్యులకు సహకరిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్, కోఆర్డినేటర్‌లకు, అధ్యాపకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.హుమేరా సయీద్, ఎన్ఎస్ ఎస్ కోఆర్డినేటర్ సుజాత, ఎన్‌సిసి కోఆర్డినేటర్‌లు, లియో సభ్యులను లయన్స్ డిస్ట్రిక్ట్ చైర్మెన్‌లు, లయన్ పి.రాములు గౌడ్, లయన్ విజయేందర్‌రెడ్డి, లయన్ రామప్ప అధ్యక్ష కార్యదర్శులు లయన్ వెంకటేశం, లయన్ యల్.మల్లేశం, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లాకు 2అసెంబ్లీ, 1ఎంపీ స్థానం కేటాయించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

ఉమ్మడి మెదక్ జిల్లాకు రెండు అసెంబ్లీ, ఒక ఎంపీ స్థానం కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర యువత అధ్యక్షులు జగన్ ముదిరాజ్ అన్నారు. శనివారం నిర్వహించిన సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజన్న ఆధ్వర్యంలో ప్లీనరీ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 25న హైదరాబాద్‌లోని బేగంపేట్ పైగా ప్యాలెస్‌లో జరిగే ముదిరాజ్ ప్లినరీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర జనాభాలో 12శాతం ఉన్న ముదిరాజ్ కులానికి.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో రెండు అసెంబ్లీ స్థానాలు, 1ఎంపీ స్థానం కేటాయించాలని కోరారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రతీ నియోజకవర్గానికి 50000 నుండి 100000 జనాభా ఉన్నారని.. వచ్చే ఎన్నికల్లో ముదిరాజ్లకు ఏ పార్టీ



లైతే రాజకీయంగా అవకాశం కల్పిస్తే వారికే ముదిరాజ్‌ల మద్దతు ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మహిళా విభాగం అధ్యక్షురాలు మందుల వరలక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాసన్పల్లి నారాయణ, జిల్లా ముదిరాజ్ మహాసభ నాయకులు కొత్లా పూర్ శ్రీనివాస్, సుధాకర్, చెంద్రశేఖర్, పోతిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సుమంగళి చెంద్రశేఖర్, సంగారెడ్డి మండల కన్వీనర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



'అసమ్మతి బీఆర్ఎస్ నేతలు దామోదర్ కోవర్ట్ లే'

నవతెలంగాణ-జోగిపేట

'అందోల్ నియోజకవర్గంలో అసమ్మతి బీఆర్ఎస్ నేతలు దామోదర్ కోవర్ట్‌లే' అని జిల్లా మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పి. నారాయణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు లక్ష్మీకాంత రెడ్డి ఆరోపించారు. అందోల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నదన్నారు. కొందరు లేనిపోని అవాస్తవ ప్రకటనలు చేస్తూ ప్రభుత్వాన్ని తప్పుదోవ పాటించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అందోల్ నియోజకవర్గంలో పార్టీలో చీలికలు తీసుకువచ్చేందుకు.. కొందరు స్వప్రయోజనాల కోసం పార్టీపై అవాకులు చెవాకులు చేస్తున్నారన్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా నిర్వర్తిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా స్థానిక ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ గెలపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. పార్టీలో ఏమైనా అసమానతలు ఉంటే చర్చించి వాటిని పరిష్కరించుకోవాలి తప్ప ఇలా బహిరంగ ప్రకటనలు చేయడం సరికాదన్నారు. కార్యకర్తలు అభద్రతాభావానికి లోనుకాకూడదని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు లింగ గౌడ్, ఎంపీపీ బాలయ్య, వైస్ ఎంపీపీ మహేశ్వర్ రెడ్డి, వైస్ మున్సిపల్ చైర్మెన్ ప్రవీణ్, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కృష్ణ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశం, శ్రీనివాస్ యాదవ్, అనిల్‌రెడ్డి, శంకర్, మహేష్ యాదవ్, రాజు, మొగులయ్య పాల్గొన్నారు.



పుల్‌కుర్తి కేజీబివీలో సేఫ్టీ, సెక్యూరిటీల తనిఖీ

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

డీఈఓ ఆదేశాల మేరకు పుల్‌కుర్తిలోని కేజీబీవీలో సేఫ్టీ మరియు సెక్యూరిటీ విధానాన్ని మనూర్ జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం నాగారం శ్రీనివాస్, ఎస్ఏ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలు బి.జ్యోతి, సీఆర్పీ మఠం రాజులు శనివారం తనిఖీ చేశారు. ఏపాఠశాలలో సేఫ్టీ మరియు సెక్యూరిటీకి సంబంధించి ఎటువంటి సౌకర్యాలు పిల్లలకు అందుబా టులో ఉన్నాయి. అగ్ని ప్రమాద జరిగితే ఎటువంటి రక్షణ చర్యలు చేపట్టాలనే అంశాలపై ఆరా తీశారు. లైంగిక వేధింపులు ఉన్నాయా, దుర్భాషలు, దూసరింపులు పిల్లలు ఎదుర్కొంటున్నారా, బిల్డింగ్ ఏ స్థితిలో ఉందో తెల్సుకున్నారు. ఆట స్థలం ఉందా, పిల్లలకు ఆహారం మెను ప్రకారం అందిస్తున్నారా. కిచెన్‌లో కీటకాల నివారణ చేపట్టారా, కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు, చికెన్ పాలు తాజావి అందుతున్నాయా లేదా అడిగి తెల్సుకున్నారు. పప్పులు,బియ్యం పురుగులు, మట్టి పెళ్ళలు లేకుండా ఉంటున్నాయా, అనే అనేక రకాల సేఫ్టీ మరియు సెక్యూరిటీ అంశాలను పరిగణనలోకి తీసుకుని తనిఖీ చేశారు. ఈ తనిఖీలోవారి వెంట సంతోషి స్పెషల్ అధికారిణి, సిఆర్టిలు సిబ్బంది ఉన్నారు.

రెగ్యులరైజ్ అసాధ్యం

- పోస్టులు, వయోపరిమితి పెంచాం
- సమ్మె విరమించండి
- సేవలకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు
- డీహెచ్ డాక్టర్ శ్రీనివాసరావు
- సెకెండ్ ఏఎన్ఎం యూనియన్ల నాయకులతో చర్చలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయడం అసాధ్యం. అది అయ్యే పని కాదు. చాలా సమస్యలతో ముడిపడి ఉన్నది. జాతీయ ఆరోగ్య మిషన్లో సెకెండ్ ఏఎన్ఎంలు మాత్రమే లేరు. మిగిలిన క్యాడర్ల వారు కూడా ఉన్నారు. అదే విధంగా వైద్యారోగ్యశాఖలోనే కాకుండా మిగిలిన శాఖల్లోనూ కాంట్రాక్టు ఉద్యోగులున్నారు. న్యాయవివాదాలు రాకుండా కాంట్రాక్ట్ ఏఎన్ఎంలకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం సానుకూలంగా ముందుకొచ్చింది. రెగ్యులర్ ఏఎన్ఎం పోస్టుల భర్తీకి సంబంధించి ఇది వరకే ఇచ్చిన నోటిఫికేషన్లో 1,520 పోస్టులుండగా వాటిని 1,931కి పెంచాం. రాబోయే మూడు నెలల కాలంలో ఖాళీ అయ్యే పోస్టులను కూడా కలుపుతాం. వయోపరిమితిని ఓసీలకు 48 ఏండ్లకు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 53 ఏండ్లకు పెంచాం. వెయిటేజీని అత్యధికంగా 20 మార్కుల నుంచి 30 మార్కులకు పెంచాం. పరీక్షను ఇంగ్లీష్తో పాటు తెలుగులోనూ నిర్వహిస్తాం. పరీక్షకు సిద్ధపడేందుకు మెటీరియల్ను, జిల్లాల్లో ఉచిత శిక్షణ ఇస్తాం. ఏఎన్ఎంల వివిధ రకాల డిమాండ్లు, పనిభారంపై అధ్యయనం వేసేందుకు రాష్ట్ర స్థాయి కమిటీ వేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఆ కమిటీ కొన్ని వారాల్లోనే నివేదిక ఇస్తుంది. రాష్ట్రంలో తల్లులు, బిడ్డలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు దెబ్బతినకుండా సమ్మె విరమించాలి.... " అని రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకులు డాక్టర్ జి.శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. శనివారం హైదరాబాద్ కోఠిలోని డీహెచ్ కార్యాలయంలో ఆయన ఆయా సంఘాల నేతలతో చర్చించాక మీడియా సమావేశంలో మాట్లాడారు.

రాష్ట్రంలో కొన్ని సంఘాలు కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను సమ్మెకు ప్రేరేపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. దేశంలో అన్ని రాష్ట్రాల కన్నా తెలంగాణలోనే జీతాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. గుజరాత్లో రూ.17 వేలు, ఆంధ్రప్రదేశ్లో రూ.23,393, కర్ణాటకలో రూ.18,523 మాత్రమే చెల్లిస్తున్నారని ఉదహరించారు. తెలంగాణలో రెగ్యులర్ ఉద్యోగి బేసిక్ పేను ఇస్తున్నట్టు తెలిపారు. కాంట్రాక్ట్ ఏఎన్ఎంలకు ఇస్తున్న వెసులుబాటుతో రెగ్యులర్ ఉద్యోగాల్లో 99.99 శాతం వారికే వస్తాయని తెలిపారు. జనాభా ప్రాతిపదికన కొత్త పోస్టుల మంజూరు యోచన కూడా ఉందని వెల్లడించారు. మార్కులు, సీనియార్టీ ప్రాతిపదికన అంటూ రెగ్యులరైజేషన్ చేయలేమని స్పష్టం చేశారు. దీంతో న్యాయసంబంధమైన సమస్యలు వచ్చే అవకాశముందని తెలిపారు. ప్రభుత్వ సేవలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమ్మెను ప్రోత్సహిస్తున్న యూనియన్ల నాయకుల అంతరాత్మకు కూడా రెగ్యులరైజ్ కాదనే విషయం తెలుసని డీహెచ్ కామెంట్ చేశారు. ఉన్నవి 2000 ఉద్యోగాలైతే 5000 మందిని రెగ్యులరైజ్ చేయాలంటే వారిలో ఎవరిని చేయాలి? అని యూనియన్ నాయకులను ప్రశ్నించారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను ఒకరకంగా ప్రభుత్వం పరోక్షంగా రెగ్యులర్ చేస్తున్నట్టేనని డీహెచ్ వ్యాఖ్యానించారు.

ప్రభుత్వంతో చర్చలు విఫలం
కాంట్రాక్ట్ ఏఎన్ఎంల సమ్మె కొనసాగింపు
-టీయూఎంహెచ్ఇయూ

సమ్మె ఐదో రోజుకు చేరిన సందర్భంగా ప్రభుత్వం ఆహ్వానం మేరకు డీహెచ్తో జరిగిన చర్చల్లో తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (టీయూఎంహెచ్ఇయూ - సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర అధ్యక్షులు ఎండి ఫసియుద్దీన్,యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాద నాయక్, యూనియన్ రాష్ట్ర కోశాధికారి ఏ కవిత,రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ బలరాం, కిరణ్మయి, సుగుణ, ప్రభవతి, మాధవి, అనిత, ప్రమీల తదితర ప్రతినిధులు పాల్గొన్నారు. యధావిధిగా రెగ్యులర్ చేయడం కుదరదనీ, 70 మార్కులకు రాత పరీక్ష ఉంటుందనీ, 30 మార్కుల సర్వీస్ వెయిటేజీ ఇస్తామనీ, నోటిఫికేషన్లో అదనంగా 411 పోస్టులు పెంచి మొత్తం 1,931 పోస్టులు భర్తీ చేస్తామనీ, అత్యధికంగా వయోపరిమితి 53 ఏండ్లు ఉంటుందన్న ప్రభుత్వం చెప్పిన విషయాలపై వారు ఆ యూనియన్ జిల్లాల ప్రతినిధులు, రాష్ట్ర కమిటీలో చర్చించారు. ఆ సమావేశాల్లో అందరిని రెగ్యులర్ చేయాలనీ, రాత పరీక్ష రద్దు చేయాలనీ, సమ్మె చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించినందున సమ్మె యథాతథంగా కొనసాగుతుందని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాదానాయక్ తెలిపారు. ప్రభుత్వమే పునరాలోచించి చర్చలు జరిపి సమ్మెను విరమింపజేయాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం జిల్లాల్లోని సమ్మె శిబిరాల్లో వినూత్న కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు.

వీఆర్ఏల కోసం 14 వేలు సృష్టించలేదా?
-ఎం.నరసింహ

డీహెచ్తో జరిగిన చర్చలు విఫలమైనట్టు ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు తెలిపారు. ఈ మేరకు ఆ యూనియన్ ఒక ప్రకటన విడుదల చేసింది. జాతీయ ఆరోగ్య పథకం కేంద్ర ప్రభుత్వ మిషన్ అయినప్పటికీ ఉద్యోగుల ఎంపిక విషయం మాత్రం రాష్ట్ర పరిధేనని తెలిపారు. వీఆర్ఏల కోసం 14 వేల పోస్టులను సృష్టించిన ప్రభుత్వం ఏఎన్ఎంల కోసం 4 వేల పోస్టులను సృష్టించలేదా? అని ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ప్రభుత్వానికి ధన్యవాదాలు
-బీఆర్టీయూ

పోస్టులు పెంచి, వయోపరిమితిలో సడలింపునిచ్చిందనందుకు బీఆర్టీయూ అనుబంధ సెకెండ్ ఏఎన్ఎం అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపింది. డీహెచ్ మీడియా సమావేశం అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాధ మాట్లాడుతూ రెగ్యులర్ ఏఎన్ఎం పోస్టుల సంఖ్యను 5,500కు పెంచాలని కోరినట్టు తెలిపారు. గత 20 ఏండ్లుగా సబ్ సెంటర్లు పెరగలేదనీ, జనాభా ప్రాతిపదికన వాటిని పెంచితే సమస్య పరిష్కారమవుతుందన్నారు.

అన్ని ఖాళీలను భర్తీ చేయాలి
-తెలంగాణ వైద్యారోగ్య ఉద్యోగుల సంఘం
హెచ్1 యూనియన్

రాష్ట్రవ్యాప్తంగా ఎంపీహెచ్ఏ ఖాళీలన్నింటినీ గుర్తించి భర్తీ చేయాలని తెలంగాణ వైద్యారోగ్య ఉద్యోగుల సంఘం హెచ్1 యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కర్నాటి సాయిరెడ్డి కోరారు. జనాభా ప్రాతిపదికన మైదాన ప్రాంతాల్లో 5 వేల జనాభాకు, ఏజెన్సీ ఏరియాలో 3 వేల జనాభాకు ఒక సబ్ సెంటర్ మంజూరు చేయాలని సూచించారు.

జీవో జారీ

కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్లో ఇప్పటికే గుర్తించిన 1,520 పోస్టులతో పాటు అదనంగా 146 ఖాళీలను భర్తీ చేయనున్నట్టు వైద్యారోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో పాటు వయోపరిమితి, వెయిటేజీ పాయింట్ల పెంపును ఆమోదించినట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వీటితో పాటు తెలంగాణ వైద్య విధాన పరిషత్లో ప్రకటించిన 265 పోస్టులను కూడా ఇప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్లో కలిపినట్టు వైద్యారోగ్యశాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

సీటు కోసం హీటెక్కుతున్న జహీరాబాద్..

- దక్కించుకునేందుకు నేతల పాట్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అసెంబ్లీ సీటు కోసం నేతలు పోటాపోటీగా ప్రయత్నాలు కొనసాగిస్తుండటంతో జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో రాజకీయం హీటెక్కుతోంది. సీఎం కేసీఆర్ చేయించిన సర్వేల ప్రకారం... ప్రస్తుత ఎమ్మెల్యే మాణిక్రావుపై ప్రజల్లో వ్యతిరేకత ఉంది. అందువల్ల ఈసారి కేసీఆర్ ఆయనకు టిక్కెట్ నిరాకరించవచ్చని సమాచారం. మాణిక్రావుకు బదులుగా నరోత్తమ్ (మొదట టీడీపీ, ఆ తర్వాత కాంగ్రెస్, ఇప్పుడు బీఆర్ఎస్)కు ఆ స్థానాన్ని కేటాయించనున్నారని సమాచారం. దీంతో మాణిక్రావు అనుచరులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నట్టు తెలిసింది. ఇప్పటికే ఈ విషయమై సీఎం కేసీఆర్తోనూ, మంత్రి కేటీఆర్తోనూ మాణిక్రావు చర్చించారు. అయినా ఫలితం కనబడలేదని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. అయితే మాణిక్రావుపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని చెబుతున్న కొందరు నేతలు.. నరోత్తమ్ను కూడా అంగీకరించటం లేదు. ముఖ్యంగా అక్కడి సీనియర్ నాయకుడు ఎమ్జీ రాములుతోపాటు మరికొందరు నేతలు ఆయనకు వ్యతిరేకంగా ఉన్నట్టు తెలంగాణ భవన్లో గుసగుసలు వినబడుతున్నాయి. కొన్ని సామాజిక వర్గాలు కూడా నరోత్తమ్ను వ్యతిరేకిస్తున్నాయని వినికిడి. ఈ క్రమంలో మధ్యేమార్గంగా సీఎం కేసీఆర్ ఢిల్లీ వసంత్ పేరును పరిశీలిస్తున్నట్టు తెలిసింది. ఉన్నత విద్యావంతుడు కావటం, రైతుల డిమాండ్లపై గతంలో ఢిల్లీ స్థాయిలో పాదయాత్ర నిర్వహించటం, 22 ఏండ్లుగా సామాజిక కార్యక్రమాలను నిర్వహించటంలాంటి అంశాలతో ఆయన సీఎం దృష్టిలో పడ్డారని బీఆర్ఎస్కు చెందిన ఓ సీనియర్ వ్యాఖ్యానించారు. అయితే మాణిక్రావు, నరోత్తమ్, వసంత్... ఈ ముగ్గురిలో ఎవరి పేరును కేసీఆర్ ఖరారు చేస్తారనే దానిపై ఇంకా స్పష్టత రాలేదని ఆయన చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ తొలి జాబితాలో కూడా జహీరాబాద్ అభ్యర్థి పేరు ఉండకపోవచ్చని అభిప్రాయపడ్డారు. ఆ నియోజకవర్గానికి చెందిన నేతలు మాత్రం తమ లీడర్కే టిక్కెట్ దక్కించుకునేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. అందుకోసం వారు గత కొన్ని రోజులుగా హైదరాబాద్లోనే తిష్టవేశారు.

మెడికల్ సీట్లు ఇవ్వండి

- హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

నవతెలంగాణ-హైదరాబాద్బ్యూరో

రాష్ట్రంలోని 54 వైద్య కళాశాలల్లో తొలి విడత సీట్ల కేటాయింపు ప్రక్రియ పూర్తి చేసేందుకు కాళోజీ వైద్య విశ్వవిద్యాలయానికి హైకోర్టు అనుమతిచ్చింది. రాష్ట్ర విభజన తర్వాత ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీల్లో కాంపిటేటివ్ అథారిటీ కోటాలోని మెడికల్, డెంటల్ కోర్సు సీట్లు తెలంగాణ స్టూడెంట్స్కే చెందుతాయని పేర్కొంటూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 72ను సవాల్ చేసిన పిటిషన్లో హైకోర్టు పైవిధంగా మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఆ జీవోను ఏపీకి చెందిన ఆరుగురు విద్యార్థులే సవాల్ చేశారని, ఈ కారణంగా 53 కాలేజీల్లో సీట్ల కేటాయింపు నిలిపివేయలేమని చెప్పింది. తమ ఉత్తర్వుల తర్వాత ఆరుగురు విద్యార్థులకు సీట్లు వస్తే సమస్యే లేదని, సీట్లు రాకపోతే ఏం చేస్తారో చెప్పాలని యూనివర్సిటీని ఆదేశించింది. విచారణను ఈ నెల 23కి వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ అలోక్ అరధే ఆధ్వర్యంలోని హైకోర్టు డివిజన్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత నెలకొల్పిన 34 కాలేజీల్లో ఆ కోటా సీట్లన్నీ తెలంగాణ విద్యార్థులకే చెందుతాయని, రాష్ట్ర ఏర్పాటుకు ముందున్న 20 కాలేజీల్లోని ఆ కోటా సీట్లు ఏపీ, తెలంగాణ విద్యార్థులకు చెందుతాయని ప్రభుత్వం చెప్పింది. రాష్ట్ర విభజన చట్టానికి వ్యతిరేకంగా జీవో 72 ఉందని, తెలంగాణలోని కొత్త, పాత కాలేజీలన్నింటిలోనూ ఆ కోటా సీట్లు ఏపీ స్టూడెంట్స్కు కూడా లభిస్తాయనేది పిటిషనర్ల వాదన.

టీబీపై సీరియస్గా వ్యవహరించాలి

- రోగి కుటుంబీకుల పైనా దృష్టిని పెట్టాలి
- ఈ వ్యాధి ఇప్పటికీ ఒక సవాలే
- ఆరోగ్య, వైద్య నిపుణుల ఆందోళన

న్యూఢిల్లీ : భారత్లో క్షయవ్యాధి నియంత్రణలో మోడీ సర్కారు ఆశించిన లక్ష్యాలను సాధించలేకపోతున్నది. టీబీ నిరోధానికి విధించిన డెడ్లైన్ సమీపిస్తున్న తరుణంలో కేంద్రం పనితీరుపై ఆరోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టీబీ నియంత్రణ అంటే వ్యాధిని నిరోధించే వైపుగా చర్యలు చేపట్టాలి కానీ వ్యాధిన బారిన పడిన వారిని లెక్కించకుండా గణాంకాల ద్వారా తప్పించుకోవాలని చూడటం కాదని చెప్పారు. భారత్లో టీబీ వ్యాధి అనేది ఇప్పటికీ ఒక పెద్ద సవాలుగానే ఉన్నదనీ, దీని నుంచి రోగిని మాత్రమే కాకుండా రోగి కుటుంబాన్ని కూడా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నదని వారు తెలిపారు. వారి కుటుంబాలను రక్షించడానికి చర్యలు ప్రారంభించే ముందు రోగిని గుర్తించి చికిత్స చేయాల్సి ఉంటుందని వివరించారు. ఫుడ్ బాస్కెట్స్ టీబీ రోగుల కుటుంబ సభ్యులలో అంటువ్యాధులను ఎలా నిరోధించవచ్చనే దానిని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ తన అధ్యయనంలో పునరుద్ఘాటించింది. ఫుడ్ బాస్కెట్స్ అనేవి టీబీ మరణాలను కూడా తగ్గించగలవని వివరించింది. కేసులను నమోదు చేయకుండా 'మేడిపండు చందంగా' దేశంలోని టీబీని నిరోధించామని చెప్పుకునే ప్రయత్నాలు దేశంలో జరుగుతున్నాయని ఆరోగ్య, వైద్య నిపుణులు తెలిపారు. 2025 టీబీని నిర్మూలించేందుకు ప్రధాని మోడీ చేసిన వాగ్దానం గడువు సమీపిస్తున్న తరుణంలో ప్రభుత్వ నిష్క్రియాత్మక తీరు ఆశ్చర్యం, ఆవేదన కలిగించక మానవని ఆందోళన వ్యక్తం చేశారు. భారత్లో టీబీ మహమ్మారికి ప్రధాన కారణాలలో పోషకాహార లోపం ఒకటని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోషకాహారం విషయంలో దృష్టిని సారించాలని చెప్పారు. దేశంలో దాదాపు 80 శాతం మంది టీబీ రోగులు ప్రయివేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతారని అంచనా. అయితే ప్రభుత్వ నివేదికలో ప్రచురించిన డేటా ప్రకారం.. ఇది 30 శాతంగా ఉన్నది. ఈ వ్యాధిని 2012లో నోటిఫై చేసినప్పటికీ, ఆ తర్వాత దానిని తెలియజేయకపోవడం శిక్షార్హమైన నేరంగా మారింది. నోటిఫై చేయని ఒక టీబీ పేషెంట్ వారు అర్హులైన పోషకాహార స్టైఫండ్ను కోల్పోతారు. అలాగే కనీసం ఆరు నెలల యాంటీ ట్యూబర్క్యులర్ డ్రగ్స్ని రోగికి కట్టుబడి ఉండేలా చూసే ఆరోగ్య కార్యకర్తల సేవలకు సైతం దూరమయ్యే పరిస్థితులు ఉంటాయి. కేంద్రంలోని మోడీ సర్కారు టీబీ విషయంలో సీరియస్గా వ్యవహరించి వ్యాధిని నియంత్రించాలని ఆరోగ్య నిపుణులు, వైద్యులు సూచించారు. రోగి, వారి కుటంబానికి అవసరమైన మందులు, పోషకాహారం, ఇతర వైద్య సేవలు సక్రమంగా అందేలా చూడాలని తెలిపారు. టీబీని నియంత్రించే చర్యలను పటిష్టం చేయకపోతే అది తీవ్ర రూపం దాల్చి మరింతగా నష్టాన్ని తీసుకొచ్చే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు.

మేడ్ ఇన్ ఇండియా గెలాక్సీ జెడ్ ఫ్లిప్5, జెడ్ ఫోల్డ్ 5 విక్రయాలు ప్రారంభం

నవతెలంగాణ-హైదరాబాద్ : శాంసంగ్ మేడ్ ఇన్ ఇండియా ఫోల్డబుల్ అల్టిమేట్ పవర్ హౌస్ గా వినియోగదారులకు సాటిలేని ఫోల్డబుల్ అనుభవాలను స్మార్ట్ఫోన్లు గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 5, జెడ్ ఫోల్డ్ 5, నేటి నుంచి విక్రయాలు అందిస్తుంది. ఇప్పుడు గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 5, జెడ్ ఫోల్డ్ 5 రెండింటికీ భారతదేశంలో ప్రారంభమయ్యాయి. గెలాక్సీ జెడ్ ఫ్లిప్5, తన సరికొత్త ఫ్లెక్స్ విండోలో అల్టిమేట్ పాకెట్ చక్కని డిమాండ్ను చూశాయి. మొదటి 28 గంటల్లో 100,000 మంది చేయదగిన సెల్ఫ్-ఎక్స్ప్రెషన్ పరికరం కాగా, గెలాక్సీ జెడ్ ఫోల్డ్ అనేది పెద్ద స్క్రీన్తో వినియోగదారులు స్మార్ట్ఫోన్లను ముందస్తుగా బుక్ చేసుకున్నారు. గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 5 ఔటర్ స్క్రీన్ ఇప్పుడు 3.78 రెట్లు పెద్దగా, గతంలో కన్నా ఎక్కువ వినియోగాన్ని అందిస్తుంది.

అతిగా తినడం మానండి.. బాదంలను తీసుకోండి : నటి ప్రణీత సుభాష్

నవతెలంగాణ-హైదరాబాద్ : మీరు అతిగా తినడం, మీ కోరికలను తీర్చుకోవడానికి ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాల కోసం నిరంతరం శోధించడంతో విసిగిపోయారా? ప్రఖ్యాత కన్నడ నటి ప్రణీత సుభాష్ మీకు ఈ ప్రత్యామ్నాయ ఆహారాల గురించి వెల్లడించారు. అవేమిటంటే... వ్యక్తిగతంగా తనకు బాదం, పెరుగు, వంటివి తినడం చాలా ఇష్టమన్నారు. బాదం గురించి తాను మీకు కొన్ని అద్భుతాలను చెప్తానన్నారు. ఈ చిన్న గింజలు ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, ప్రోటీన్ వంటి అన్ని రకాల మంచి మూలకాలను కలిగి ఉన్నాయన్నారు. కుటుంబం మొత్తం ఆనందించగలిగే రుచికరమైన, ఆరోగ్యకరమైన చిరుతిండిగా బాదంను మార్చవచ్చన్నారు. ఒక చేతినిండా (30 గ్రాములు లేదా 23 బాదం పప్పులు) బాదం పప్పులు ఎక్కడైనా, రోజులో ఎప్పుడైనా ఏడాది పొడవునా తినవచ్చన్నారు. అలాగే తాజా పండ్లు, కూరగాయలను భాగం చేసుకోవాలన్నారు. భోజనంలో తాజా పండ్లు, కూరగాయలను జోడిస్తుంటానన్నారు. ఆహారంతో మరింత సంతృప్తికరమైన, పోషకమైన సంబంధానికి కొత్త మార్గాన్ని ప్రారంభించండని తెలిపారు

3 రైళ్లలో అగ్ని ప్రమాదాలు

- వేర్వేరు చోట్ల ఘటనలు
- నాగ్పూర్లో తెలంగాణ ఎక్స్ప్రెస్ నిలిపివేత



న్యూఢిల్లీ : వివిధ ప్రాంతాల్లోని మూడు ఎక్స్ప్రెస్ రైళ్లలో శనివారం అగ్ని ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. పలు బోగీలు దగ్ధమయ్యాయి. మహారాష్ట్రలోని నాగ్పూర్ సమీపంలో తెలంగాణ ఎక్స్ప్రెస్కు త్రుటిలో పెనుప్రమాదం తప్పింది. శనివారం ఉదయం తెలంగాణ ఎక్స్ప్రెస్లోని ఎస్-2 బోగీలో మంటలు చెలరేగడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. అప్రమత్తమైన సిబ్బంది రైలును నాగ్పూర్ సమీపంలో నిలిపేశారు. ప్రయాణికులు బోగి నుంచి కిందకు దిగి పరుగులుపెట్టారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు. ప్రమాదంలో ఎవరికీ హాని జరగలేదని, ప్రయాణికులంతా సురక్షితంగా ఉన్నారని అధికారులు వెల్లడించారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు.

బెంగళూరులో ఉద్యాన్ ఎక్స్ప్రెస్..

కర్నాటకలోని బెంగళూరులో ఉన్న సంగోలి రాయన్న రైల్వేస్టేషన్లో ఆగి ఉన్న ఓ రైలులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఉద్యాన్ ఎక్స్ప్రెస్ శనివారం ఉదయం 5:45 గంటలకు చేరుకుంది. ప్రయాణికులంతా దిగిన తర్వాత ప్లాట్ఫామ్పై రైలును నిలిపివుంచారు. ఉదయం 7:10 గంటలకు రైలులోని బి1, బి2 బోగీల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో స్టేషన్లో పొగలు దట్టంగా అలముకున్నాయి. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు. రైలులో ఎవరూ లేకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. ఉదయం 7:10 గంటలకు ప్రమాదం జరిగితే.. అగ్నిమాపక సిబ్బంది 7:35కు చేరుకున్నారని స్థానికులు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని అధికారులు వెల్లడించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ఇంటర్సిటీ ఎక్స్ప్రెస్లో కూడా...

ఉదయ్పూర్-ఖజురహో ఇంటర్సిటీ ఎక్స్ప్రెస్ రైలుకు త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. మధ్యప్రదేశ్ రాష్ట్రం గ్వాలియర్ సిటీలోని సిథోలి రైల్వేస్టేషన్కు చేరుకోగానే రైలు ఇంజిన్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన లోకో పైలట్ రైలును అక్కడికక్కడే నిలిపేశారు. ఇంజిన్లో మంటలు గురించి తెలియగానే ప్రయాణికులు రైలు దిగి పరుగులు తీశారు. ముందుగా లోకో పైలట్ రైలింజన్లోంచి మంటలు రావడాన్ని గమనించారని, ఓవర్ హెడ్ ఎక్విప్మెంటు వ్యవస్థను పూర్తిగా ఆపేసి మంటలను అదుపులోకి తెచ్చారని అధికారులు తెలిపారు. ప్రమాదానికి గురైన రైలు ఇంజిన్ను తొలగించి, మరో ఇంజిన్తో రైలును గమ్యస్థానానికి పంపినట్టు చెప్పారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ జరుపుతున్నామన్నారు.

నివారణ చర్యలు సూచించండి

- కోటా విద్యార్థుల ఆత్మహత్యలపై
- కమిటీకి రాజస్థాన్ సీఎం ఆదేశం

జైపూర్ : రాజస్థాన్లోని కోటాలో విద్యార్థుల వరుస ఆత్మహత్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారుతున్నాయి. పిల్లల భవిష్యత్తుపై కోటి ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులకు బలవన్మరణాలు తీవ్ర శోకాన్ని మిగిలుస్తున్నాయి. ఈ తరుణంలో రాజస్థాన్ ప్రభుత్వం స్పందించింది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ కోటా నగరంలో విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు చర్యలను సూచించే కమిటీని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ అధికారులు, కోచింగ్ సంస్థల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో గెహ్లాట్ ఈ ఆదేశాలు జారీ చేశారు. ఇంజినీరింగ్, మెడికల్ ప్రవేశ పరీక్షలకు సిద్ధమవుతున్న వారితోపాటు సివిల్ సర్వీస్ పరీక్షలకు సిద్ధమవుతున్న వారి కోసం కోచింగ్ ఇనిస్టిట్యూట్ల కేంద్రంగా ఉన్న కోటాలో ఈ ఏడాది వరుస ఆత్మహత్యలు సంచలనం రేపాయి.

కాగా, ఈ కమిటీలో కోచింగ్ ఇన్స్టిట్యూట్ల ప్రతినిధులు, తల్లిదండ్రులు, వైద్యులు కూడా ఉండాలని గెహ్లాట్ ఆదేశించారు. కమిటీ 15 రోజుల్లోగా నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. 9, 10వ తరగతి విద్యార్థులు కోచింగ్ ఇన్స్టిట్యూట్లలో చేరడం వల్ల అదనపు భారం పడుతుందని గెహ్లాట్ చెప్పారు. దీంతో కమిటీ తన నివేదికలో ఏ సలహాలు, సూచనలు చేస్తుందోనన్న విషయంపై ఆసక్తి నెలకొన్నది.

సుస్థిరత దిశగా భారతీయ పరిశ్రమలను బలోపేతం చేయడానికి నెట్ జీరో సమ్మిట్ 2023

నవతెలంగాణ-హైదరాబాద్ : భారతదేశంలోని ప్రముఖ మెటీరియల్ హ్యాండ్లింగ్ ఎక్విప్మెంట్ ప్రొవైడర్ GEAR భాగస్వామ్యంతో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ టెక్నాలజీ, హైదరాబాద్, నెట్ జీరో సమ్మిట్ మొదటి ఎడిషన్ను విజయవంతంగా నిర్వహించింది. "నెట్-జీరో 2023: ఇండియన్ ఇండస్ట్రీ ఇనిషియేటివ్స్ అండ్ ఇంప్లికేషన్స్," అనే నేపథ్యంతో ఈ కార్యక్రమం ఆగస్టు 19వ తేదీ శనివారం IMT హైదరాబాద్లో జరిగింది. తెలంగాణ ప్రభుత్వం, డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్, ఎక్సైడ్ ఎనర్జీ, ITC లిమిటెడ్, గ్రీన్కో ఇన్ఫోసిస్ల ప్రతినిధులతో సహా ప్రముఖ వక్తలు మరియు ప్రతినిధులు, తమ పరిజ్ఞానం మరియు వ్యూహాలను పరస్పరం మార్చుకోవడానికి సమావేశమయ్యారు కార్యక్రమం లో భాగంగా ఆరోగ్య సంరక్షణ మరియు ఔషధాల నుండి తయారీ, లాజిస్టిక్స్ మరియు రిటైల్ వరకు నెట్ జీరో యొక్క విభిన్న పరిమాణాలను అన్వేషించే డైనమిక్ ప్యానెల్ చర్చలు ఉన్నాయి.

ఆ రైతుల ఖాతాల్లోనూ నగదు జమ చేయాలి

- సీఎం కేసీఆర్కు చాడ లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రైతు రుణమాఫీ పథకంలో భాగంగా పంటరుణాలు పూర్తిగా చెల్లించిన వారికీ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రైతుల ఖాతాల్లో నగదును జమ చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్రావుకు శనివారం ఆయన లేఖ రాశారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రుణమాఫీ కార్యక్రమంలో పంటరుణాలను తీసుకుని, పూర్తిగా చెల్లించిన వారికి రుణమాఫీ చేసినట్టు ట్రెజరీ ద్వారా బ్యాంక్లో నగదు పడినట్టు రైతుల ఫోన్కు సమాచారం వచ్చినట్టు తెలుస్తున్నదని తెలిపారు. పంటరుణాలు కట్టిన వెంటనే సంబంధిత ఖాతా రద్దు చేయబడుతున్నదనీ, ఆ ఖాతాలో ఎలాంటి నగదు జమ కాలేదంటూ బ్యాంక్ అధికారులు ప్రకటిస్తున్నారని పేర్కొన్నారు. కానీ ట్రెజరీ ద్వారా నగదు చెల్లించినట్టు సమాచారం ఇస్తున్నారని వివరించారు. రుణమాఫీ విధివిధానాల ప్రకారం పంటరుణాలు చెల్లిస్తే రుణమాఫీ నగదు పూర్తిగా ఇవ్వనున్నట్టు చెప్తున్నారని తెలిపారు. కానీ రైతులకు రుణమాఫీ డబ్బులు పడకపోవడం, ట్రెజరీ ద్వారా చెల్లించినట్టు సమాచారం రావడంతో వారు తీవ్ర అయోమయంలో ఉన్నారని పేర్కొన్నారు. పంటరుణాల అకౌంట్ రద్దు చేసిన వారి వ్యక్తిగత అకౌంట్కు రుణమాఫీ నగదు ఇవ్వొచ్చని సూచించారు. ఇలాంటి గందరగోళ పరిస్థితులు ఎందుకు జరుగుతున్నాయో సంబంధిత అధికారులకూ తెలియకపోవడం అన్యాయంగా ఉందని విమర్శించారు. పంటరుణాలు చెల్లించిన వారికి రుణమాఫీ నగదు వేయడంలో జరిగిన గందరగోళ పరిస్థితులపై ప్రభుత్వం స్పష్టతనివ్వాలని కోరారు.

CESL పెద్ద ఎత్తున శక్తి సామర్థ్య లైట్లు చలనశీలత కోసం అవగాహన ప్రచారం



నవతెలంగాణ : ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క పూర్తి అనుబంధ సంస్థ అయిన కన్వర్జెన్స్ ఎనర్జీ సర్వీసెస్ లిమిటెడ్ , గ్రామ్ ఉజాల చొరవ కింద ఎల్ఈడీ ల్యాంప్లను అందించే లక్ష్యంతో శక్తి సామర్థ్య లైటింగ్ను స్వీకరించడానికి అవగాహన ప్రచారాన్ని నిర్వహించింది. గ్రామీణ గృహాలు. నేషనల్ ఇంప్లిమెంటేషన్ కమిటీ చే ఆమోదించబడిన "మిషన్ లైఫ్" యొక్క స్ఫూర్తిదాయకమైన థీమ్ కింద, ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ని జరుపుకోవడానికి లైటింగ్ను ఉపయోగించడం మరియు స్థిరమైన చలనశీలత పరిష్కారాలను ప్రోత్సహించడం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి ప్రచారం నిర్వహించబడింది.

నాగిన్తో చురుకైన భాగస్వామ్యంతో భూత్ చిప్స్ను విడుదల చేసిన టూ యమ్!

నవతెలంగాణ-హైదరాబాద్ : భారతదేశంలో అమిత కారంగా ఉండే మిరపకాయ భుత్ జోలాకియాతో అద్భుతమైన రుచిని సృష్టించడానికి పరిశ్రమలో మొదటి సారిగా నాగిన్తో భాగస్వామ్యం చేసుకుంది. ఈసందర్భంగా బ్రాండ్ అంబాసిడర్ వరుణ్ ధావన్, ఉరఫ్ మసాలా గురు కూడా తన అనుభవాన్ని తమ అనుసరణీయులతో పంచుకున్నారు. బయట మండుతున్నది. లోపల కూడా అంతే రీతిలో మండి పోతుంది (కారం గా ఉంది) అన్నారు. ఈ ఆవిష్కరణ గురించి గిల్ట్ ఫ్రీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మార్కె టింగ్ వైస్ ప్రెసిడెంట్ యోగేష్ తివారీ మాట్లాడుతూ... టూ యమ్! కొత్త యు గం బ్రాండ్గా, ఎల్లప్పుడూ నేటి డైనమిక్ యువత అవసరాలను తీర్చడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ అభిరుచి, ఈ విభాగంలో వైవిధ్యత తీసుకురా వటంతో పాటుగా ఈ వినూత్న రుచిని పుట్టించిందన్నారు

5జీ సేవల కనీస రోల్ అవుట్ బాధ్యతను విజయవంతం చేసిన భారతి ఎయిర్టెల్

నవతెలంగాణ-హైదరాబాద్ : భారతదేశంలోని అన్ని 22 టెలికాం విభాగాల్లో 26 గిగా హెడ్జ్ (జీహెచ్ జెడ్) స్పెక్ట్రమ్లో డిపార్ట్మెంట్ ఆఫ్ టెలి కమ్యూనికేషన్స్ (డీఓటీ) నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా 5జీ సేవలను ప్రవేశపెట్టే కనీస రోల్-అవుట్ బాధ్యతను తాము విజయవంతంగా పూర్తి చేశామని భారతదేశంలోని ప్రముఖ టెలికమ్యూనికేషన్ సర్వీస్ ప్రొవైడర్లలో ఒకటైన భారతి ఎయిర్టెల్ వెల్లడించింది. కంపెనీ తన వినియోగదారులకు 26 గిగా హెడ్జ్ (జీహెచ్ జెడ్) స్పెక్ట్రమ్లో ఎయిర్ టెల్ విస్తృతమైన 5జీ ప్లస్ అనుభవాలను అందించే దిశలో నిరంతరం ఆవిష్కరణలను సిద్ధంగా ఉంది. ఈ ప్రత్యేకమైన పనితీరు సామర్థ్యాన్ని, 5జీ స్వీకరణకు పెరుగుతున్న వేగాన్ని క్షేత్ర స్థాయిలో ప్రదర్శించింది. ఎయిర్టెల్ 5జి సేవ ఇప్పుడు దేశవ్యాప్తంగా 5000 నగరాలు, పట్టణాలలో అందుబాటులో ఉన్నాయి.